Published from Vijayawada PRGI NO:APTEL/2011/41440

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com

విజయవాడ Vijayawada | సంపుటి:14 Vol.No.14 | సంచిక:107 Issue No.107 | బుధవారం Wednesday | సెప్టెంబరు 03, 2025 03 September 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor: Ankireddypalle Ramamohan Reddy | పేజీలు :8 Pages 8 | వెల: 3 రూ Rs 3\-

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana



లోపలి పేజీలో

శ్రీ శక్తి పీఠంలో శ్రీ వారాహి గణపతి మంత్ర హోమం





## దేశంలోనే తొలిసారిగా సికె దిన్నె ప్రభుత్వ పాఠశాలలో స్మార్ట్ కిచెన్

**❖ స్మార్ట్ కిచెన్ ను ప్రారంభించిన రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి లోకేష్ ❖ పనితీరును పరిశీలించి రాష్ట్రవ్యాప్తంగా అమలుచేస్తామని వెల్లడి ❖ ఈసారి విద్యార్థులతోపాటు తనకు కూడా పరీక్షేనన్న మంత్రి లోకేష్ ❖ విద్యార్థులను కన్నబిడ్డల్లా భావించి నాణ్యమైన విద్య అందించాలని సూచన**

ప్రజాభూమిప్రతినిధి,కమలాపురం:

దేశంలోనే తొలిసారిగా కమలాపురం నియోజకవర్గం సికె దిన్నె ఎంపిపి పాఠశాల ఆవరణలో రూ.2కోట్లతో ఏర్పాటుచేసిన సెంట్రలైజ్డ్ అడ్వాన్స్ డ్ స్మార్ట్ కిచెన్ ను రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ మంగళవారం ప్రారంభించారు. కమలాపురం 2, జమ్మలమడుగు 2, కడపలో 1 స్మార్ట్ కిచెన్ ను మంత్రి లోకేష్ వర్చువల్ గా ప్రారంభించారు. డొక్కాసీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కింద ఈ 5 స్మార్ట్ కిచెన్ల ద్వారా 136 పాఠశాలలకు చెందిన 10,332 మంది విద్యార్థులకు 13 ప్రత్యేక వాహనాల్లో ఆహారాన్ని పంపిస్తారు. న్యూట్రిషనిస్ట్ పర్యవేక్షణలో సోలార్ పవర్ తో పనిచేసే ఈ స్మార్ట్ కిచెన్ లో అత్యుత్తమ నాణ్యతా ప్రమాణాలను పాటిస్తారు. మెరుగైన నాణ్యత కోసం ఇక్కడ ప్రత్యేక ఏర్పాటు చేసిన ఆర్ఓ ప్లాంటు నీటినే వంటకు ఉపయోగిస్తారు. ఆర్ఓ ప్లాంటు, ఆహార పంపిణీ వాహనాలను కూడా మంత్రి చేతుల మీదుగా ప్రారంభించారు. ప్రభుత్వం సూచించిన మెనూ ప్రకారం శుచి,రుచితో కూడిన భోజనాన్ని నిర్ణీత సమయానికి తాము అందించగలమని సిబ్బంది తెలిపారు. డిసెంబర్ కల్లా కడప జిల్లాలోని 11 మండలాల్లో 33 స్మార్ట్ కిచెన్ల ద్వారా 1,24,689 మంది విద్యార్థులకు రుచి, శుచికరమైన ఆహారాన్ని అందిస్తామని మంత్రి లోకేష్ చెప్పారు. తల్లిదండ్రుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకొని స్మార్ట్ కిచెన్లను మరింత మెరుగ్గా తీర్చిదిద్దాలని మంత్రి కోరారు.

మిగతా 2లో

## రాజధాని ప్రాజెక్టులకు ఎస్పీవీ



**❖ అర్బన్ డిజైన్లు, ఆర్కిటెక్చరల్ గైడ్ లైన్స్ నోటిఫికేషన్ కు ఆమోదం ❖ కన్వెన్షన్ సెంటర్లకు భూమి ఇచ్చేందుకు అంగీకారం ❖ సీఎం చంద్రబాబు నేతృత్వంలో 52వ సీఆర్డీఏ అథార్టీ సమావేశం**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

రాజధానిలో కీలక నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసేలా దృష్టి సారించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. మంగళవారం సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి నేతృత్వంలో 52వ సీఆర్డీఏ అథార్టీ సమావేశం జరిగింది. ఏడు అంశాలకు ఈ సమావేశంలో ఆమోదం లభించింది. రాజధాని పరిధిలో చేపట్టే కీలక ప్రాజెక్టులు కార్యరూపం దాల్చేలా స్పెషల్ పర్పస్ వెహికల్ ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు, ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు, స్మార్ట్ ఇండస్ట్రీస్, ఐకానిక్ బ్రిడ్జి, స్పోర్ట్స్ సిటీ, రివర్ ఫ్రంట్, రోప్ వే, ఇన్నర్ రింగ్ రోడ్ వంటి ప్రాజెక్టుల నిమిత్తం స్పెషల్ పర్పస్ వెహికల్ దోహద పడుతుంది.

మిగతా 2లో

## ఎరువులపై ఎవరూ ఆందోళన చెందొద్దు .. నిల్వలున్నాయి

సీఎం చంద్రబాబు

**❖ ఎరువులు, పురుగు మందుల రహిత రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దాలి ❖ ఎరువుల వినియోగం తగ్గించేలా రైతుల్లో అవగాహన ❖ నష్టపరిహారం చెల్లించి అయినా తెగులు వచ్చిన కాఫీ పంటను తొలగించాలి: సీఎం చంద్రబాబు**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

రాష్ట్రంలో ఎరువుల సరఫరాపై రైతులెవరూ ఆందోళన చెందొద్దని ముఖ్యమంత్రి చంద్రబాబు భరోసా ఇచ్చారు. డిమాండ్ కంటే అదనంగానే నిల్వలు ఉన్నాయని స్పష్టం చేశారు.

మిగతా 2లో



## గంగమ్మ కుంట చెరువు వద్ద కృష్ణా జలాలకు వైయస్ జగన్ జలహారతి



లోపలి పేజీలో



## జగన్ కు చంద్రబాబు విసిరిన సవాల్ ఒక ఏడుపులా ఉంది: సజ్జల

**❖ జగన్ అంటే భయమా అని ప్రశ్నించిన సజ్జల ❖ మీ మంద బలంతో ప్రతిపక్ష గొంతు నొక్కుతారా అని ప్రశ్న ❖ ఎన్టీఆర్‌ను వెన్నుపోటు పొడవడం చంద్రబాబు ఘనత అంటూ ఎద్దేవా**

ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి:-

అసెంబ్లీకి హాజరుకావాలంటూ వైసీపీ అధినేత జగన్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు విసిరిన సవాల్ ఒక ఏడుపులా ఉందని వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి ఎద్దేవా చేశారు. చంద్రబాబుకు నిజంగా దమ్ము, ధైర్యం ఉంటే ముందుగా వైఎస్ జగన్‌కు ప్రతిపక్ష హోదా కల్పించాలని

మిగతా 2లో

## ప్రతీ పోర్టుకూ కనెక్టివిటీ మాస్టర్ ప్లాన్





**❖ తూర్పు తీర మారిటైమ్ లాజిస్టిక్స్ గేట్ వేగా ఏపీ ❖ జల, వాయు, రోడ్డు, రైలు మార్గాలను అనుసంధానించేలా ఇంటిగ్రేటెడ్ లాజిస్టిక్స్ సిస్టం ❖ విశాఖలో జరిగిన ఈస్ట్ కోస్ట్ మారిటైమ్ లాజిస్టిక్స్ సమ్మిట్ లో ముఖ్యమంత్రి చంద్రబాబు**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

తూర్పు తీర మారిటైమ్ లాజిస్టిక్స్ గేట్ వేగా ఏపీ మారు తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఉత్తరాది రాష్ట్రాలతో పాటు పొరుగు రాష్ట్రాలైన తెలంగాణా, మహారాష్ట్ర, చత్తీస్ ఘడ్, కర్ణాటక తదితర రాష్ట్రాల హింటర్ ల్యాండ్ కార్గోను కూడా ఏపీ పోర్టుల ద్వారా రవాణా చేసేలా కార్యాచరణ చేపడుతున్నామని వివరించారు. మంగళవారం విశాఖలో జీఎఫ్ఎస్టీ ఆధ్వర్యంలో జరిగిన ఈస్ట్ కోస్ట్ మారిటైమ్ లాజిస్టిక్స్ సమ్మిట్ కు సీఎం ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఏపీని లాజిస్టిక్స్ హబ్ గా తీర్చిదిద్దేందుకు కార్యాచరణ చేపడుతున్నామని సీఎం స్పష్టం చేశారు. ఈస్ట్ కోస్టు గేట్ వేగా ఏపీ అత్యుత్తమ ప్రదేశమని అన్నారు. సదస్సు కంటే ముందు మారిటైమ్ లాజిస్టిక్స్ అభివృద్ధిపై దేశవ్యాప్తంగా వివిధ పోర్టులు, కార్గో హ్యాండ్లింగ్ కంపెనీలకు చెందిన 62 మంది సీఈఓలతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. రాష్ట్రంలో మారిటైమ్ లాజిస్టిక్స్ రంగంలో ఉన్న అవకాశాలు, పోర్టు కార్గో హ్యాండ్లిగ్ లో మౌలిక సదుపాయాల కల్పన, రోడ్డు, రైలు కనెక్టివిటి, ఓడరేవుల్లో టెర్మినళ్ల ఆధునీకరణ, షిప్ బిల్డింగ్, మారిటైమ్ లాజిస్టిక్స్ లో అంతర్జాతీయంగా అనుసరిస్తున్న ప్రమాణాలతో పాటు వివిధ అం శాలను ప్రతిపాదించారు. ప్రస్తుతం రాష్ట్రం లోని వివిధ పోర్టుల ద్వారా 69 మిలియన్ టన్నుల మేర ఇనుప ఖనిజం, 11 మిలియన్ టన్నుల బొగ్గు, 5.5 మిలియన్ టన్నుల ఎరువుల రవాణా జరుగుతోందని సీఎం తెలిపారు. బల్క్ కార్గో రవాణాకు భారీ నౌకలు రాకపోకలు సాగించేలా 18 మీటర్ల లోతైన ఓడరేవులు తూర్పుతీరంలో ఏపీ మినహా మరెక్కడా లేవన్నారు. సముద్ర రవాణా పరంగా ఏపీ దేశంలోనే రెండో స్థానంలో ఉందన్నారు. పోర్టులకు అనుసంధానంగా మూడు పారిశ్రామిక కారిడార్లు కూడా ఏపీలో ఉన్నాయని తెలిపారు. పొరుగు రాష్ట్రం తెలంగాణా డ్రైపోర్టును ఏర్పాటు చేసి మచిలీపట్నం ద్వారా కార్గో రవాణా చేయాలని భావిస్తోందని అన్నారు. గోదావరి నది ద్వారా అంతర్గత జల రవాణా మార్గాలతో మహారాష్ట్ర, కర్ణాటక కూడా ఏపీలోని కొన్ని పోర్టుల ద్వారా సరకు రవాణా చేయాలని భావిస్తున్నట్టు సీఎం స్పష్టం చేశారు. ఇవన్నీ ఏపీకి ఉన్న సానుకూలతలని తెలిపారు. ప్రతీ పోర్టుకు కనెక్టివిటీ మాస్టర్ ప్లాన్పోర్టులు, ఎయిర్ పోర్టులు, రహదారులు, రైలు మార్గాలను అనుసంధానించి ఇంటిగ్రేటెడ్ లాజిస్టిక్స్ వ్యవస్థను రూపొందిస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. వీటితో పాటు అంతర్గత జలరవాణా మార్గాలను కూడా అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. గోదావరి, కృష్ణా నదుల ప్రవాహ మార్గాల్లో దాదాపు 1500 కిలోమీటర్ల మేర జల రవాణా మార్గాలను వినియోగించుకునేందుకు అవకాశం ఉంద న్నారు. కాకినాడ-చెన్నైల మధ్య పురాతనమైన బకింగ్ హామ్ కెనాల్ రవాణా మార్గాన్ని పునరుద్ధరిస్తామని సీఎం తెలిపా రు. ఈ రవాణా మార్గాలను అనుసంధానించటం ద్వారా అతి తక్కువ రవాణా వ్యయం సాధించేందుకు ఆస్కా రం ఉంటుంద న్నారు. రాష్ట్రంలో ప్రస్తు తం ఆపరేషనల్ గా ఉన్న పోర్టులు, కొత్తగా అందుబాటులోకి రానున్న పోర్టులతో రహ దారులు, రైలు మార్గాలు, అంతర్గత జలర వాణా, ఎయిర్ కార్గో మార్గాలను అనుసంధానించేలా ప్రతీ పోర్టుకూ కనెక్టివిటి మాస్టర్ ప్లాన్ రూపొందిస్తామని సీఎం వెల్లడించారు. రవా ణా పరమైన అంశాలను నిర్వహించేందుకు వీలుగా ఏపీలో త్వరలోనే లాజిస్టిక్స్ కార్పోరే షన్ ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

మిగతా 2లో



## బీఆర్ఎస్ నుంచి కవిత సస్పెన్షన్..

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-

బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీ కవితను సస్పెండ్ చేయడం తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర కలకలం రేపుతోంది. పార్టీ నుంచి ఆమెను సస్పెండ్ చేస్తున్నట్టు అధికారిక ప్రకటన వెలువడిన వెంటనే, ఆమె మద్దతుదారులు, జాగృతి కార్యకర్తలు పెద్ద ఎత్తున నిరసనలకు దిగారు. జూబ్లీహిల్స్‌లోని జాగృతి ప్రధాన కార్యాలయానికి భారీ సంఖ్యలో చేరుకున్న కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. 'జై కవితక్క.. జై జాగృతి' అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఇదే సమయంలో, హరీశ్ రావు, జగదీశ్ రెడ్డి, సంతోష్ రావులకు వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శిస్తూ తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ పరిణామంతో జాగృతి కార్యాలయం వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా జాగృతి నేతలు మాట్లాడుతూ, కవితను పార్టీ నుంచి బహిష్కరించడం వల్ల ఆమెకు ఎలాంటి నష్టం జరగదని అన్నారు. తన తండ్రి కేసీఆర్‌పై సీబీఐ విచారణను ఆమె తట్టుకోలేకపోయారని తెలిపారు. చాలా రోజులుగా కవితను పార్టీకి దూరం చేసేందు కు కుట్రలు జరుగుతున్నాయని వారు ఆరోపించారు. సామాజిక తెలంగాణ కోసమే కవిత పోరాడుతున్నారని, బడుగు బలహీన వర్గాలు ఆమె వెంటే ఉంటాయని స్పష్టం చేశారు. కవిత ఏ నిర్ణయం తీసుకున్నా తాము కట్టుబడి ఉంటామని తేల్చిచెప్పారు.మరోవైపు, ఈ తాజా పరిణామాలపై ఎమ్మెల్సీ కవిత తన సన్నిహితులతో సమాలోచనలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. పార్టీ నిర్ణయం నేపథ్యంలో, తన ఎమ్మెల్సీ పదవితో పాటు పార్టీ సభ్యత్వానికి కూడా రాజీనామా చేయాలని ఆమె నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఈ అంశాలపై స్పష్టత ఇచ్చేందుకు ఆమె మీడియా ముందుకు వచ్చే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

## ప్రతిపక్ష హోదా అడుక్కుంటే రాదు... ప్రజలివ్వాలి -సజ్జలకు సోమిరెడ్డి కౌంటర్

**❖ ప్రతిపక్ష హోదా ఇస్తే సత్తా చూపిస్తామన్న సజ్జల ❖ ప్రతిపక్ష హోదా కోసం వైసీపీ అడుక్కోవడం హాస్యాస్పదమన్న సోమిరెడ్డి ❖ పులివెందుల ప్రజల్ని కలవడానికీ జగన్‌కు ఎంట్రీ పాస్ కావాలా? అంటూ విమర్శలు ❖ కూటమి పాలనకు ప్రజల నుంచి బ్రహ్మరథం లభిస్తోందని వెల్లడి**



ప్రజాభూమిప్రతినిధి,నెల్లూరు

"ప్రతిపక్ష హోదా అనేది అడుక్కుంటే వచ్చేది కాదు, అది ప్రజలు తీర్పు ద్వారా ఇవ్వాలి" అం టూ వైసీపీ నేతలపై టీడీపీ సీనియర్ నేత, సర్వే పల్లి శాసనసభ్యుడు సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తమ కు ప్రతిపక్ష హోదా ఇస్తే అసెంబ్లీకి వచ్చి సత్తా చూపిస్తామని వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో,

మిగతా 2లో



### బోధిధర్మ అవార్డు అందుకున్న కుంగ్ ఫు మాస్టర్ సత్తిబాబు

లోపలి పేజీలో



### ఘనంగా పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు

లోపలి పేజీలో



### అలరించిన మానస నృత్య కళా కేంద్రం ప్రదర్శన

లోపలి పేజీలో

### ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమం

లోపలి పేజీలో

# ప్రజాభూమి

బుధవారం ,సెప్టెంబరు 03, 2025




# సంపాదకీయం

## ఆర్ఎస్ఎస్ తో నో పేచీ.. మోడీ రిటైర్ అయ్యేది అపుడేనా..!?



బీజేపీ మాతృ సంస్థ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ .ఆర్ఎస్ఎస్ కాషాయం పార్టీ మీద గుర్రు మీద ఉంది అన్నది చాలా కాలంగా వినిపిస్తున్న మాట. అయితే అది కాస్తా ఆగస్టు నెలలో చల్లారిపోయింది. రెండు వైపుగా రాజీలు కుదిరాయని ప్రచారం సాగుతోంది. బీజేపీకి .ఆర్ఎస్ఎస్ కి మధ్య ఎలాంటి గ్యాప్ లేదని అటూ ఇటూ ఇపుడు అంతా అంటున్నారు. ప్రధానిగా మోడీ కానీ .ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ కానీ ఇద్దరూ కలసి మెలసి ముందుకు సాగబోతున్నారు అన్నది తాజా చిత్రంగా ఆవిష్కృతం అవుతోంది.సరిగ్గా రెండు నెలల క్రితం జూలైలో జరిగిన నాగ్ పూర్ మీటింగ్ లో .ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ 75 ఏళ్ళు నిండిన వారు హుందాగా రాజకీయాల నుంచి తప్పుకోవాలని సంచలన ప్రకటన చేశారు. అది నరేంద్ర మోడీని ఉద్దేశించినదే అని పెద్ద ఎత్తున ప్రచారం సాగింది. ఎందుకంటే సెప్టెంబర్ 17 నాటికి మోడీకి 75 ఏళ్ళు నిండుతున్నాయి. దాంతో .ఆర్ఎస్ఎస్ గురి మోడీ మీదనే అని అనుకున్నారు. విపక్షాలు కూడా దీని మీద తీవ్ర స్థాయిలో స్పందించాయి. అయితే బీజేపీ నుంచి అయితే పెద్దగా స్పందన రాలేదు. కట్ చేస్తే లేటెస్ట్ గా ఢిల్లీలో జరిగిన ఆర్ ఎస్ ఎస్ వందవ వార్షికోత్సవాలలో అదే మోహన్ భగవత్ మాట్లాడుతూ 75 నిబంధన గురించి తాను ఏమీ మాట్లాడలేదని అన్నారు. అంతే కాదు బీజేపీని తాము ఎక్కడా నియంత్రించలేమని కూడా స్పష్టం చేశారు.ఇదిలా ఉంటే మోహన్ భగవత్ కూడా ఇదే నెలలో 75 ఏళ్లు నిండిన వారు అవుతారు. అంటే అటు మోడీ కానీ ఇటు మోహన్ భగవత్ కానీ ఇద్దరూ ఈ ఏజ్ నిబంధనతో తప్పుకోవాల్సి వస్తోంది. ఢిల్లీ సభలో మోహన్ భగవత్ మాట్లాడుతూ తాను కానీ ఎవరు అయినా .ఆర్ఎస్ఎస్ ఆదేశిస్తే ఎనభై ఏళ్ళు అయినా పదవి లో కొనసాగాల్సిందే అని కూడా అన్నారు. దానిని బట్టి మోడీ మరో టెర్మ్ పీఎం గా ఉన్నా ఓకే అన్నట్లుగా సంకేతం ఇచ్చేశారు అని చెప్పుకున్నారు. ఈ విధంగా మోహన్ భగవత్ మోడీ సైతం తమ పదవులలో మరిన్నాళ్ళు కొనసాగుతారు అని అంటున్నారు.

నిజానికి చూస్తే బీజేపీకి .ఆర్ఎస్ఎస్ కి మధ్య గ్యాప్ 2019 ఎన్నికల ఫలితాల తరువాత వచ్చాయని చెబుతారు. బీజేపీకి ఏకంగా 304 సీట్లు సొంతంగా రావడంతో బీజేపీలో అతి ధీమా వచ్చింది అని చెబుతారు. పైగా .ఆర్ఎస్ఎస్ సహకారం లేకుండా తాము ముందుకు సాగగలమన్న ఆలోచనలు కూడా వచ్చాయని చెబుతారు. ఆ అయిదేళ్ళ పాలనలో . ఆర్ఎస్ఎస్ ని పూర్తిగా పక్కన పెట్టారు అని అంటారు. అయితే .ఆర్ఎస్ఎస్ సైతం గుర్రుగా ఉన్నా బీజేపీ బలం చూసి ఏమీ చేయలేకపోయింది అని అంటారు. ఇక 2024లో బీజేపీ మ్యాజిక్ ఫిగర్ కి ఆమడ దూరం వెనక్కి వెళ్ళడంతో కమలం పార్టీలో అంతర్మధనం మొదలైంది అదే సమయంలో బీజేపీ చేస్తున్న తప్పులు అన్నీ కూడా .ఆర్ఎస్ఎస్ అప్పటి నుంచే మెల్లగా గుర్తిస్తూ సమయానుకూలంగా ప్రకటనలు ఇస్తోంది అని చెబుతారు. ఇలా గ్యాప్ పెరిగిపోయి చివరికి మోడీకి 75 ఏళ్ళ ఏజ్ కండిషన్ దాకా వెళ్ళింది అని అంటారు.ఈ క్రమంలో .ఆర్ఎస్ఎస్ ని ప్రధాని నరేంద్ర మోడీ ఆగస్ట్ 15 జెండా పండుగ వేళ ఎర్ర కోట మీద నుంచి ఇచ్చిన స్పీచ్ లో ప్రత్యేకంగా కొన్ని నిముషాలు .ఆర్ఎస్ఎస్ ని పొగడడానికే కేటాయించారు. .ఆర్ఎస్ఎస్ దేశానికి చేసీ సేవలను ఆయన ఈ సందర్భంగా ప్రస్తుతించారు. దాంతో .ఆర్ఎస్ఎస్ ని ఎందుకు ఆయన ఇంతలా కితాబులు ఇస్తున్నారు అన్న చర్చ కూడా సాగింది. అయితే దాని పర్యవసానం కూడా ఢిల్లీలోని .ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ స్పీచ్ లో కనిపించింది. 75 ఏళ్ళ ఏజ్ నిబంధన ఏదీ లేదని తేల్చేశారు. అలా మోడీకి భారీ రిలీఫ్ లభించింది అని చెప్పాలి.తాజా పరిణామాలతో నరేంద్ర మోడీ మరో పదేళ్ళ పాటు దేశానికి ప్రధానిగా కొనసాగేందుకు వీలు కలుగుతోంది అని అంటున్నారు.

ఈ టెర్మ్ అయిదేళ్ళూ ఎలాగూ ఆయనే ఉంటారు. 2029 ఎన్నికల తరువాత కూడా బీజేపీ గెలిస్తే మరో టీర్మ్ మోడీ ప్రధానిగా నాలుగవ సారి పదవీ ప్రమాణం చేస్తారు అలా 2034 దాకా కొనసాగేందుకు వీలు కలుగుతుందని అంటున్నారు. ఇక్కడ మ్యాటర్ ఏమిటి అంటే బీజేపీకి .ఆర్ఎస్ఎస్ అండ కావాలి. అది లేకుండా సొంతంగా వెళ్తే 2024 లో వచ్చిన ఫలితాలు వస్తాయన్నది ఒక చర్చగా ఉంది. అలాగే .ఆర్ఎస్ఎస్ అజెండా అమలు కావాలంటే దేశంలో బీజేపీ బలమగా ఉండడమే కాదు అధికారంలో ఉండాలి. అపుడే కాశ్మీర్ లో 370 ఆర్టికల్ రద్దు అయినా లేక రామ మందిరం నిర్మాణం లాంటివి అయినా సాకారం అవుతాయి. ఇలా ఉభయతారకంగా వ్యవహారం ఉంది. అందుకే ఈ రాజీ. ఇక మీదట ఏ విధంగానూ లేదు పేచీ అని అంటున్నారు.

## జగన్ కు చంద్రబాబు విసిరిన సవాల్ ఒక ఏడుపులా ఉంది

మొదటిపేజీ తరువాయి

ఆయన సవాల్ విసిరారు. ప్రతిపక్ష హోదా ఇవ్వడానికి ప్రభుత్వం ఎందుకు భయపడుతోందని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఈ సందర్భంగా సజ్జల మాట్లాడుతూ, "ప్రతిపక్ష హోదా ఇస్తే ప్రజల తరఫున మా గొంతు వినిపిస్తాం. కానీ మీకున్న మంద బలంతో మా గొంతు నొక్కాలని చూస్తున్నారు. అందుకే జగన్‌కు ఆ హోదా ఇవ్వడం లేదు. మీరు ఆ హోదా ఇస్తే చాలు, మీ అందరికీ సమాధానం చెప్పడానికి జగన్ ఒక్కరే సరిపోతారు" అని వ్యాఖ్యానించారు. కేవలం మీడియా సమావేశంలో మాట్లాడితేనే సమాధానం చెప్పలేక టీడీపీ నేతలు దూషణలకు దిగుతున్నారని ఆయన మండిపడ్డారు.చంద్రబాబు పాలనపై కూడా సజ్జల తీవ్ర విమర్శలు చేశారు. "ముప్పై ఏళ్లు సీఎంగా చేశానని చంద్రబాబు చెప్పుకుంటారు. కానీ ఆయన పేరు చెప్పగానే ఎన్టీఆర్‌ను ఎలా వెన్నుపోటు పొడిచారన్నదే గుర్తుకొస్తుంది. ఆ వెన్నుపోటుపై ఆయన సంబరాలు చేసుకోవాలి" అని వ్యంగ్యాస్త్రాలు సంధిం చారు. కుటుంబ సభ్యులను, కోర్టులను చంద్రబాబు ఎలా మేనేజ్ చేశారో అందరికీ తెలుసని ఆరోపించారు. స్పీకర్‌ను 'బూతుల్లో ఎక్స్‌పర్ట్' అని అభివర్ణించిన సజ్జల, ఆయన ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం హా స్యాస్ప దంగా ఉందని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వ పాలనలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారని సజ్జల ఆవేదన వ్యక్తం చేశారు. "రాష్ట్రంలో యూరియా కొరత తీవ్రంగా ఉంది. యూరియా కోసం రైతులు గంటల తరబడి చెప్పులు లైన్‌లో పెట్టి ఎదురుచూస్తున్నారు. చివరికి సీఎం సొంత నియోజకవర్గం కుప్పంలో కూడా ఇదే పరిస్థితి నెలకొంది" అని విమర్శించారు. చంద్రబాబు ప్రజలను మోసం చేశారని, అందుకే ప్రజల్లోకి వెళ్లాలంటే భయపడుతున్నారని అన్నారు. ఆయన కార్యక్రమాలన్నీ ఈవెంట్ మేనేజ్‌మెంట్‌ను తలపిస్తున్నాయని విమర్శించారు. ప్రజల్లోకి వెళితే చంద్రబా బును వెంటపడి కొడతారని సజ్జల హెచ్చరించారు.

## ప్రతిపక్ష హోదా అడుక్కుంటే రాదు... ప్రజలివ్వాలి -సజ్జలకు సోమిరెడ్డి కౌంటర్

మొదటిపేజీ తరువాయి

సోమిరెడ్డి స్పందన ప్రాధాన్యత సంతరించుకుంది. ఓటమిని అంగీకరించలేక, ని యంతృత్వ ధోరణి నుంచి జగన్ ఇంకా బయటకు రాలేకపోతున్నారని సోమిరెడ్డి ఎద్దేవా చేశారు. మంగళవారం నాడు నెల్లూ రులో మీడియాతో మాట్లాడిన సోమి రెడ్డి, వైసీపీ నేతల వ్యాఖ్యలపై ఘాటుగా స్పం దించారు."గత ప్రభుత్వంలో సకల శాఖల మంత్రిగా పెత్తనం చెలాయించిన సజ్జల రామకృష్ణారెడ్డి, ఇప్పుడు ప్రతిపక్ష హోదా కోసం దేబిరించడం హాస్యాస్పదంగా ఉంది. ప్రజలు తిరస్కరించిన తర్వాత ఆ హోదా కోసం పదేపదే అడుక్కోవడం సిగ్గుచేటు" అని సోమిరెడ్డి విమర్శించారు. సొంత నియోజకవర్గమైన పులివెందులలో జడ్పీటీసీని కూడా గెలిపించుకోలేని జగన్ రెడ్డిని కలవాలంటే, అక్కడి ప్రజలకు కూడా ఎంట్రీ పాసులు పెట్టడం ఆయన నియంత పోకడలకు నిదర్శనమని అన్నారు. సొంత ప్రజలనే కలుసుకోలేని నాయకుడు రాష్ట్రాన్ని ఎలా పాలిస్తాడని ప్రశ్నించారు.గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం అన్ని విధాలా సర్వనాశనమైందని సోమిరెడ్డి ఆరోపిం చారు. "ఆ దరిద్రపు పాల న నుంచి ప్రజలు విముక్తి కోరుకు న్నారు. అందుకే ఇప్పుడు కూటమి ప్రభు త్వం ఏ ఊరికి వెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడుతు న్నారు. మేం ప్రజల్లోకి వెళ్లేందుకు ఎప్పుడూ భయపడం" అని ఆయన స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ వైసీపీపై విమర్శలు గుప్పించారు. "మీరు అమ్మఒడి కింద ఒక బిడ్డకే సాయం చేస్తే, మేం 'తల్లికి వందనం' పథకంతో ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అంత మందికీ లబ్ధి చేకూరుస్తున్నాం. మీరు రైతుభరోసా కింద రూ.7500 ఇస్తే, మేం 'అన్నదాత సుఖీభవ'గా రూ.13,500 అందిస్తు న్నాం," అని తేడాలను వివ రించారు. వీటితో పాటు 'స్త్రీశక్తి' ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 'దీపం' పథకంతో ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తూ అన్ని వర్గాలకు అండగా నిలుస్తున్నామని తెలిపారు.చంద్రబాబుపై వైసీపీ నేతలు చేస్తున్న 'వెన్నుపోటు' ఆరోపణలను సోమిరెడ్డి తీవ్రంగా ఖండిం చారు. "అనాడు పార్టీని ఒక మహిళ నుంచి కాపాడుకోవడం కోసం ప్రజాస్వామ్యబద్ధంగా అందరం కలిసి చంద్రబాబును నాయ కుడిగా ఎన్నుకున్నాం. అది వెన్నుపోటు అయితే ప్రజలు ఇన్నేళ్లుగా ఆయన్ను ఆదరిస్తారా? సొంత చిన్నాన్నను గొడ్డలితో దారుణంగా హత్య చేసి, ఆ నెపాన్ని మాపై వేసి 2019లో అధికారంలోకి వచ్చిన మీరా మా నాయకుడి గురించి మాట్లాడేది?" అని నిలదీశారు. ప్రజలు వాస్తవాలు గ్రహించడం వల్లే వైసీపీని 11 సీట్లకు పరిమితం చేశారని అన్నారు. ఇప్పటికైనా వాస్తవాలను గుర్తించి, కొంచెమైనా బుద్ధితో మాట్లాడాలని వైసీపీ నేతలకు సోమిరెడ్డి హితవు పలికారు.

## దేశంలోనే తొలిసారిగా సికె దిన్నె ప్రభుత్వ పాఠశాలలో స్మార్ట్ కిచెన్

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా స్మార్ట్ కిచెన్ ను సందర్శించిన మంత్రి లోకేష్ అక్కడ సరుకుల నాణ్యత, భోజనం తయారీ విధానాన్ని పరిశీలించారు. సికె దిన్నె స్కూలు స్మార్ట్ కిచెన్ పనితీరునుబట్టి దీనిని రాష్ట్రవ్యాప్తంగా అమలుచేస్తామని మంత్రి తెలిపారు.

విద్యార్థులతో మంత్రి లోకేష్ భేటీ

ఈ సందర్భంగా పదోతరగతి విద్యార్థినుల తరగతి గదిని పరిశీలించిన లోకేష్, వారితో భేటీ అయ్యారు. గత ఏడాది కాలంగా తాము చేపట్టిన సంస్కరణలు ఎలా ఉన్నాయని విద్యార్థులను వాకబు చేసి, వారి నుంచి సలహాలు స్వీకరించారు. విద్యార్థినులు మాట్లాడుతూ... సెమిస్టర్ వైజ్ టెక్స్ట్ బుక్స్ విధానం అమలుచేయడం వల్ల తమకు మోతబరువు తగ్గిందని తెలిపారు. క్లాస్ లీడర్ జాస్మిన్ మాట్లాడుతూ... సన్నబియ్యం ఇస్తుండటం వల్ల మధ్యాహ్న భోజనం గతంకంటే ఇప్పుడు రుచిగా బాగుంటుందని చెప్పింది. తమ స్కూలులో కంప్యూటర్ ల్యాబ్స్, కొత్త బెంచిలు ఏర్పాటుచేయాలని, కాంపౌండ్ వాల్ ఎత్తు పెంచాలని కోరగా, సాధ్యమైనంత త్వరగా వాటిని కల్పిస్తామని మంత్రి తెలిపారు. లోకేష్ ముఖచిత్రంతో తాను వేసిన డ్రాయింగ్ ను ఈ సందర్భంగా ఓ విద్యార్థిని మంత్రికి బహుకరించింది. ప్రభుత్వం కొత్తగా ఇస్తున్న యూనిఫామ్స్, బ్యాగ్స్ నాణ్యతపై మంత్రి లోకేష్ ఆరా తీశారు. గతంకంటే ఇప్పుడు బాగున్నాయని, బ్యాగుల సైజ్ కొంచెం పెంచాలని విద్యార్థినులు సూచించారు. ఇంటర్నల్ ఎసెస్ మెంట్ కోసం కొత్తగా ఇస్తున్న బుక్ లెట్స్ బాగున్నాయని తెలిపారు. సోషల్ స్టడీస్ లో నాలుగు బుక్స్ ఉన్నాయని, వాటిని రెండింటికీ కుదించాలని కోరారు. ఇంగ్లీషు టెక్స్ట్ బుక్, సప్లిమెంట్ కలిపి ఒకే బుక్ గా ఇస్తే బాగుంటుందని చెప్పారు. తమకు ఆర్ఓ తాగునీటిని అందించాలని కోరగా, మంత్రి అక్కడికక్కడే ఆదేశాలు జారీచేశారు. డిసెంబర్ కన్నా సిలబస్ పూర్తవుతుంది, మీరంతా కష్టపడి చదివి మెరుగైన ఫలితాలు సాధించాలి, ఈసారి మీకు మాత్రమే కాదు, నాకు కూడా పరీక్షేనని అన్నారు.

విద్యార్థి గంగిరెడ్డికి లోకేష్ అభినందన

సికె దిన్నె స్కూలు తరగతి గదులను సందర్శించినపుడు గంగిరెడ్డి గణేష్ రెడ్డి అనే పదోతరగతి విద్యార్థికి చెందిన నోట్ బుక్ ను చూసిన లోకేష్... చేతిరాత చాలా బాగుందంటూ ప్రత్యేకంగా అభినందించారు. ఆ తర్వాత స్కూలు ప్రధానోపాధ్యాయుని శోభారాణితో మంత్రి లోకేష్ సమావేశమై విద్యాప్రమాణాల మెరుగుదలకు సూచనలు ఇవ్వాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ... ఎసెస్ మెంట్ బుక్స్ వల్ల విద్యార్థులు రివిజన్ చేసుకోవడానికి బాగుంది, అయితే ఆ పుస్తకాలన్నీ టీచర్లు ఇంటికి తీసుకెళ్లి దిద్దడం కష్టంగా ఉందని అంటూ సైజు తగ్గించే అంశాన్ని పరిశీలించాలని కోరారు. మంత్రి లోకేష్ మాట్లాడుతూ... రాష్ట్రంలో గత ఏడాదికాలంగా విద్యారంగంలో ఎన్నో సంస్కరణలు తెచ్చాం, పారదర్శకమైన విధానాలను అమలు చేస్తున్నాం, ఒక్క పిటిఎం తప్ప మరేఇతర విద్యేతర భారాన్ని టీచర్లపై మోపడంలేదు, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను కన్నబిడ్డల్లా భావించి వారికి మెరుగైన విద్యనందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంత్రి లోకేష్ వెంట జిల్లా ఇన్చార్జి మంత్రి సబిత, జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, జాయింట్ కలెక్టర్ అధితి సింగ్, ఎమ్మెల్యేలు పుత్తా చైతన్య రెడ్డి, కడప ఎమ్మెల్యే రెడ్డివారి మాధవీరెడ్డి, ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎరువులపై ఎవరూ ఆందోళన చెందొద్దు

మొదటిపేజీ తరువాయి

ఎరువులు బ్లాక్ మార్కెట్‌కు తరలి పోకుండా కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. యూరియా బ్లాక్ మార్కెట్ చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఎరువులు బ్లాక్ మార్కెట్‌కు తరలించకుండా కఠినంగా వ్యవహరించాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. మంగళవారం సీఎం క్యాంపు కార్యాలయంలో ఎరువుల లభ్యత, ఉద్యాన పంటలు, మార్కెటింగ్ శాఖపై చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఈసారి 2లక్షల మెట్రిక్ టన్నులకుపైగా ఎరువులు రాష్ట్రానికి వచ్చాయని అధికారులు వివరించారు. ఎరువులు, పురుగుల మందుల వినియోగం తగ్గించిన రైతులకు సబ్సిడీలు ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని సీఎం సూచించారు. పంటల సాగు, సరఫరా, లభ్యత, వినియోగంపై నిరంతర పర్యవేక్షణ ద్వారా సమస్యలు రాకుండా చూడాలన్నారు.గతంతో పోలిస్తే ఈసారి 91 వేల మెట్రిక్ టన్నుల యూరియా అదనంగా వచ్చినట్టు తెలిపారు. ఇక డీఏపీ 51,700 మెట్రిక్ టన్నుల మేర వచ్చిందని గత ఏడాదితో పోలిస్తే 16 వేల మెట్రిక్ టన్నులు ఇది అదనమని అధికారులు సీఎంకు తెలిపారు. కాంప్లెక్స్ ఎరువులు కూడా ప్రస్తుత ఏడాదిలో 2.72 లక్షల మెట్రిక్ టన్నుల మేర వచ్చాయని వివరించారు.

గతంతో పోలిస్తే 1.20 లక్షల మెట్రిక్ టన్నులు ఇది అదనమని తెలిపారు. రాష్ట్రంలో ఎరువుల లభ్యత ఇంతగా ఉన్నా కొందరు కావాలని దుష్ప్రచారం చేస్తున్నారని ముఖ్యమంత్రి మండిపడ్డారు. ఇంటిగ్రేటెడ్ ఫెర్టిలైజర్ మేనేజ్‌మెంట్ సిస్టం ద్వారా యూరియా వినియోగం కూడా లెక్కించాలని సూచించారు.

నష్టపరిహారం చెల్లించి పంట తొలగింపు: ఉద్యాన పంటలకు ఆయా పంటల సాగు ఖర్చుల ప్రకారం మద్దతు ధర దక్కేలా చూడాలని అధికారులకు చంద్రబాబు ఆదేశించారు. కాఫీ తోటలకు కొత్తగా వచ్చిన తెగుళ్లపై తక్షణమే చర్యలు చేపట్టాలన్నారు. కొత్త తెగులు వచ్చిన కాఫీ పంట 20 ఎకరాల్లో ఉందని, వీటిని తొలగించాల్సిన అవసరం ఉందని అధికారులు సీఎంకు తెలిపారు. ఇతర ప్రాంతాలకు తెగులు వ్యాపించకుండా నష్టపరిహారం చెల్లించి అయినా తెగులు వచ్చిన పంటను తొలగించాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. ఈ సమీక్షలో వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు, సీఎస్ కె.విజయానంద్, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

వైఎస్సార్సీపీ నేతల విష ప్రచారానికి దీటుగా మంత్రి అచ్చెన్నాయుడు ఘాటు వ్యాఖ్యలు

రసాయన ఎరువులు, పురుగు మందుల రహిత రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఆ మేరకు వాటి వినియోగం తగ్గించేలా రైతుల్లో అవగాహన కల్పించాలని స్పష్టం చేశారు. పంటల సాగులో రసాయన ఎరువులు, పురుగు మందుల వినియోగం తగ్గించిన రైతులకు రాయితీలిచ్చే అంశంపై ప్రణాళికలు చేయాలన్నారు. ఎవరు ఎంత వినియోగిస్తున్నారనే అంశాన్ని రైతు సేవా కేంద్రాల ద్వారా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. ఎప్పటికప్పుడు రైతు సేవా కేంద్రాల ద్వారా కూడా ఎరువుల వినియోగంపై గణాంకాలు నమోదు చేయాలని సూచించారు.

## ప్రతీ పోర్టుకూ కనెక్టివిటీ మాస్టర్ ప్లాన్

మొదటిపేజీ తరువాయి

తక్కువ వ్యయంతోనే రైలు, రోడ్డు మార్గాలను పోర్టులకు అనుసంధానించే అవకాశం ఉందని తెలిపారు. పోర్టు ఆధారిత ఆర్థిక వ్యవస్థపోర్టులకు అనుసంధానంగా పారిశ్రామిక కార్యకలాపాలతో పాటు టౌన్ షిప్ లను కూడా ఏర్పాటు చేసేలా ప్రణాళికలు రూపోందిస్తున్నామని సీఎం వివరించారు. మూలపేట, మచిలీపట్నం, కాకినాడ, రామాయపట్నం ఇలా వివిధ పోర్టుల వద్ద పరిశ్రమల ఏర్పాటు, టౌన్ షిప్ ల కోసం 10 వేల ఎకరాల భూమి కూడా అందుబాటులో ఉందన్నారు. ఆర్థిక వ్యవస్థతో పాటు ఈ రంగాల్లో నైపుణ్యాలు, ఉద్యోగ అవకాశాలు మెరుగయ్యేలా లాజిస్టిక్స్ యూనివర్సిటీ, సివిల్ ఏవియేషన్ యూనివర్సిటీలు కూడా త్వరలో ఏర్పాటు అవుతాయని సీఎం తెలిపారు. విశాఖ, అమరావతి, తిరుపతి సహా రాష్ట్రంలోని వేర్వేరు ప్రాంతాల నుంచి ఎయిర్ కార్గో రవాణాకు కూడా అనువుగా ఏర్పాట్లు చేస్తామన్నారు. మొత్తంగా జీఎస్టీపీలో లాజిస్టిక్స్ రంగం 3 శాతానికి పెంచుకునేందుకు అవకాశం ఉందన్నారు. దుగరాజపట్నం సహా వివిధ ప్రాంతాల్లో షిప్ బిల్డింగ్ యూనిట్లు, మరమ్మత్తులు, కంటైనర్లు, షిప్ రీసైక్లింగ్ లాంటి పరిశ్రమల ఏర్పాటుకు అవకాశముందని సీఎం స్పష్టం చేశారు. మారిటైమ్ లాజిస్టిక్స్ కు సంబంధించి 15-20 మంది పారిశ్రామిక వేత్తలతో కూడిన సలహా బోర్డును కూడా ఏర్పాటు చేయనున్నట్టు ముఖ్యమంత్రి ప్రకటించారు. అంతకు ముందు మారిటైమ్ రంగంలోని ఆరు స్టార్టప్ కంపెనీలు ఏర్పాటు చేసిన స్టాళ్లను సీఎం పరిశీలించారు. ఎయిర్ కార్గో ఫోరం ఆఫ్ ఇండియా ఏపీ చాప్టర్ ను సీఎం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, డీబీవీ స్వామి, మారిటైమ్ బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, ఆ సంస్థ అధికారులు, జీఎఫ్ఎస్టీ వైస్ ఛైర్మన్ ఎస్.పి.టక్కర్ తదితరులు హాజరయ్యారు

## రాజధాని ప్రాజెక్టులకు ఎస్పీవీ

మొదటిపేజీ తరువాయి

అయితే ఎస్పీవీ పరిధిలోకి బయో డిజైన్ ప్రాజెక్టును కూడా తీసుకురావాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. స్పోర్ట్స్ సిటీ తరహాలోనే హెల్త్ సిటీ కూడా అమరావతిలో ఏర్పాటు కానుందని.. దాని పరిధిలో బయో డిజైన్ ప్రాజెక్టు ఏర్పాటు చేయాలని సీఎం చెప్పారు. ప్రజారోగ్య సేవల నిమిత్తం బయో డిజైన్ ప్రాజెక్టులో భాగస్వాములుగా ఉండేందుకు ఏడు దేశాలకు చెందిన నిపుణులు, సంస్థలు సిద్దంగా ఉన్నాయని సీఎం తెలిపారు. ఎస్పీవీ పరిధిలోని ప్రాజెక్టుల డిజైన్, రెవెన్యూ జనరేషన్ మొదలు నిర్మాణం పూర్తి అయ్యేంత వరకు ఎస్పీవీనే పూర్తి బాధ్యత వహించనున్నట్టు అధికారులు సీఎంకు వివరించారు.

గవర్నమెంట్ కాంప్లెక్స్ కు మౌలిక సదుపాయాలపై ఫోకస్

అమరావతిలో ప్రభుత్వ భవనాల సముదాయం కోసం అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి. దీనికి సంబంధించిన టెండర్ కు సీఆర్డీఏ అథార్టీ ఆమోదించింది. అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్ భవనాలకు అనుసంధానంగా రోడ్లు, ఫుట్ పాత్ ల నిర్మాణానికి సంబంధించిన పనులు ఇకపై మొదలు కానున్నాయి. దీంట్లో భాగంగా 53.68 కిలోమీటర్ల మేర రోడ్ల నిర్మాణం చేపట్టనున్నారు. రోడ్ల నిర్మాణమే కాకుండా... ఏడేళ్ల పాటు రోడ్ల నిర్వహణ బాధ్యతను కూడా టెండర్ దక్కించుకున్న సంస్థే చేపట్టేలా నిబంధనలు పెట్టినట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఇక రాజధాని ప్రాంతంలో అర్బన్ డిజైన్లు, ఆర్కిటెక్చరల్ గైడ్ లైన్స్ కు సంబంధించిన నోటిఫికేషన్ జారీకి అథార్టీ ఆమోదించింది. డిజైన్లను ఆమోదించే సందర్భంలో జాగ్రత్తలు తీసుకోవాలని.. అమరావతి నగరం మొత్తంగా ఆకర్షణీయంగా కన్పించేలా ఉండాలని చంద్రబాబు సూచించారు. ప్రతి కట్టడమూ ప్రజలను ఆకర్షించేలా ఉండాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సీఆర్డీఏ పరిధిలో చేపడుతున్న ప్రాజెక్టులతో కార్యాకలాపాలు పెరిగాయని అధికారులు చెప్పగా... ఈ మేరకు అవసరమైన సిబ్బందిని డిప్యుటేషన్, ఆన్ డ్యూటీ విధానంలో నియమించుకునేందుకు సీఎం అనుమతిచ్చారు.

కన్వెన్షన్ సెంటర్లకు భూములు

రాజధాని పరిధిలో కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణం కోసం కొన్ని ప్రముఖ హోటళ్లు ముందుకు వచ్చాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. రాజధాని పరిధిలో ఇప్పటికే కొన్ని ప్రముఖ హోటళ్లకు భూములు కేటాయించామని.. వాటికి అనుబంధంగా కొందరు కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణం చేపట్టాలని భావిస్తున్నారని... అయితే అందుకు భూములు ఇవ్వాలని ప్రతిపాదించాయని చెప్పారు. నిర్మాణాలు ప్రపంచ ప్రమాణాలకు ధీటుగా ఉండాలని సూచిస్తూ... ముందుకొచ్చిన సంస్థలకు కన్వెన్షన్ సెంటర్ల నిమిత్తం భూములు ఇచ్చేందుకు ముఖ్యమంత్రి అంగీకరించారు. మాస్టర్ ప్లాన్ అవసరాలకు అనుగుణంగా ఏమైనా భూ సేకరణ చేపట్టాలంటే రైతులతో మాట్లాడి ఆ ప్రక్రియ చేపట్టనున్నట్టు అధికారులు సీఎం దృష్టికి తెచ్చారు. రైతులతో మాట్లాడి... వారికి ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా ప్రక్రియను చేపట్టాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అధికారులు ఇచ్చారు. కృష్ణా నదిలోని ద్వీపాలను అభివృద్ధి చేసి టూరిజాన్ని ఆకర్షించేలా చూడాలని సీఎం సూచించారు. ఈ సమావేశంలో మంత్రి నారాయణ, మున్సిపల్, సీఆర్డీఏ, ఏడీసీ సహా వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు

## భారతీయ సంస్కృతి సాంప్రదాయాలతో శ్రీ గణేష్ నిమజ్జనం



ప్రజా భూమి, తిరుపతి రూరల్

కాలం మారే కొద్ది భక్తి కార్యక్రమాలలో కూడా డిజె సౌండ్స్, టపాకాయలు, కేరింతలు గంతులు విచిత్ర వేషధారణలతో కార్యక్రమాలు చేస్తున్న ఈ రోజుల్లో తిరుపతి రూరల్ మండలం వేమురు గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీ వినాయక స్వామివారికి వినాయక చవితి పూజలు భక్తిశ్రద్ధలతో గ్రామానికి చెందిన మహిళలు చేశారు. వినాయక స్వామి నిమజ్జనంలో భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు విలువలను కాపాడే ప్రయత్నంగా గ్రామంలోని మహిళలు కలిసికట్టుగా గత వారం రోజులుగా కోలాటాలు, వస్త్రధారణ, సాంప్రదాయ పద్ధతులు పూజలు నిర్వహించి ప్రత్యేకంగా నిలిచారు. ప్రతి గ్రామంలోనూ ఇలాంటి సాంప్రదాయాలు పాటించడం వల్ల వాతావరణ కాలుష్యం నివారణ, ప్రజలలో భక్తి భావన పెంపొంది సాంప్రదాయాలకు విలువలు చేకూర్చి రాబోయే తరాలకు తెలియపరిచే విధంగా ప్రతి హిందూ ముందుకు రావాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## శ్రీ శక్తి పీఠంలో శ్రీ వారాహి గణపతి మంత్ర హెూమం



ప్రజాభూమి, రామచంద్రపురం

తిరుపతి జిల్లా రామచంద్రపురం మండలం రాయలచెరువు కట్ట దగ్గర వెలసియున్న శ్రీ శక్తిపీఠం నందు మంగళవారం శ్రీ గణపతి నవరాత్రుల ఉత్సవాలు 7'వ రోజు, కుర్తాళం పీఠాధిపతి శ్రీ సిద్ధేశ్వరానందభారతీ మహాస్వామి దివ్య సమక్షంలో మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాదీశ్వరి మాతాజీ శ్రీ రమ్యానందభారతీ స్వామినీ వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవముగా జరుగుతున్నాయి. శ్రీ శక్తి గణపతికి విశేష ద్రవ్యములతో, పంచామృత అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరం లక్ష మొదకాలతో నిర్వహిస్తున్న హెూమలలో భాగముగా ఏడవ రోజు 11,116 మోదకములతో ప్రసాదించు శ్రీ వారాహీ గణపతి మంత్రహెూమములి నిర్వహించారు. శ్రీ పాతాళ శ్వేత వారాహి దేవికి మరియు శ్రీ పాతాళ అధర్వణ ప్రత్యంగిరా దేవికి ప్రత్యేక పూజ మరియు మంత్ర హెూమము.పరమ పూజ్యశ్రీ మాతాజీ వారిచే భక్తులకు మంత్రోపదేశం చేశారు . సుమారు 2,500 మంది భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.అందరికీ అన్న ప్రసాద వితరణ చేశారు.

## కుంట్రపాకం పంచాయతీ లో డాక్టర్ వైయస్సార్ 16వ వర్ధంతి వేడుకలు



ప్రజా భూమి,తిరుపతి రూరల్

చంద్రగిరి నియోజకవర్గంలో దిగవంతనేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి తిరుపతి రూరల్ మండలం కుంట్ర పాకం పంచాయతీలో నియోజవర్గ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు సమర్పించి, జోహార్ వైయస్ఆర్ అంటూ నినాదాలను చేశారు. అనంతరం కుంట్రపాక సర్పంచ్ శుభ పద్మనాభం రెడ్డి ఏర్పాటుచేసిన రక్తదానం శిబిరంలో రక్తదానం చేసిన పలువురికి సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, పద్మనాభం రెడ్డి, కమరం వల్లి, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కార్యకర్తలే జనసేన పార్టీకి పునాదులు ఎంపీ

### కోనపాపేటలో వైభవంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు.

యు కొత్తపల్లి ప్రజాభూమి

జనసేన పార్టీకి జనసేన కార్యకర్తలే పునాదులని కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం పొన్నాడ పంచాయతీ కోనపాపేట గ్రామంలో రాష్ట్ర డిప్యూటీ సీఎం పిఠాపురం ఎమ్మెల్యే కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు వైభవంగా నిర్వహించారు.కోనపాపేట గ్రామానికి చెందిన జనసేన పార్టీ సీనియర్ నాయకుడు పల్లేటి బాపన దొర ఆధ్వర్యంలో,గ్రామ పెద్దలు,జనసైనికులు,వీర మహిళలు సారధ్యంలో పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా 4000 మందికి భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాకినాడ ఎంపీ ఉదయ శ్రీనివాస్ హాజరయ్యారు.ఉప ముఖ్యమంత్రి. పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా భారీ అన్నదాన కార్యక్రమం జరుగును అందుకు ఎంపీ బాపన్నదొరను గ్రామ పెద్దలను ఈ సందర్భంగా అభినందించారు.అనంతరం ఎంపీ కేక్ కట్ చేసి హ్యాపీ బర్తడే డిప్యూటీ సీఎం గారు అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన కొన్ని విషయాలను బాపన్న దొర ఎంపీకి వివరించారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు తుమ్మల రామస్వామి,మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు.గ్రామ పెద్దలు,జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు,మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.



# అనకాపల్లి జిల్లాలో విద్యకే ప్రథమ ప్రాధాన్యం

### 50 లక్షల రూపాయలు ఒ ఎన్ జి సి వారి సహకారంతో 11 స్మార్ట్ క్లాస్ రూమ్‌లు ప్రారంభించిన అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం రమేష్

ప్రజాభూమి ప్రతినిధి,అనకాపల్లి:



సోమవారం అనకాపల్లి జిల్లాలో కశింకోట మండలంలో రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంటు సభ్యులు డాక్టర్ సీ.ఎం రమేష్ చేతులమీదుగా జిల్లా పరిషత్ బాలికొన్నత పాఠశాలలో మరియు తేగాడలో ఉన్నటువంటి కేజీబీవీ పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసినటువంటి స్మార్ట్ క్లాసులను ఘనంగా ప్రారంభించారు.అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ విద్య అనేది జీవితంలో అత్యంత విలువైన ఆస్థి అని, ప్రత్యేకంగా ఆడపిల్లలకు చదువు మన సమాజాన్ని మార్చే సాధనం అని తెలిపారు.అనకాపల్లి జిల్లాలో విద్యకే ప్రథమ ప్రాధాన్యం భావించి పాఠశాలల ప్రత్యేక అభివృద్ధి కొరకు అనేక కార్యక్రమాల్లో భాగంగా నేటి యువత టెక్నాలజీని ఆధారం చేసుకొని స్మార్ట్ క్లాసుల ద్వారా అయితే నేర్చుకునే శక్తి మరింత తొందరగా ఉంటుందని నేపథ్యంలో ఓఎన్జిసి సంస్థ వారిని సి ఎస్ ఆర్ నిధులు ద్వారా మా జిల్లా పాఠశాలలో ఏర్పాటు చేయాలని కోరగా దాదాపు 50 లక్షల రూపాయలు ఖర్చుతో మొత్తం జిల్లాలో 11 పాఠశాలలకు డిజిటల్ క్లాస్ రూమ్ లు అందజేశారని తెలిపారు.విద్యార్థులు సాంకేతిక పద్ధతుల్లో నేర్చుకోవడం ద్వారా నైపుణ్యాల అభివృద్ధి చెందుతుందని వివరించారు.కశింకోట హైస్కూల్ హెడ్ మాస్టర్ స్వర్ణ కుమారి పాఠశాలలో అవసరమైన సౌకర్యాల గురించి వివరించి ప్రధానంగా ఉన్నటువంటి బాలిక ఉన్నత పాఠశాలలో ఇంటర్మీడియట్ వరకు ఇదే స్కూల్లో చదువుకునే అవకాశం కల్పించవలసిందిగా కోరారు అదేవిదంగా డైనింగ్ హాల్,వాటర్ ప్లాంట్ వంటి సౌకర్యాలను పాఠశాలకు అందించడానికి ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలని ఎంపీ కి తెలియజేసారు.హెడ్మాస్టర్ అభ్యర్థన మేరకు కచ్చితంగా చర్యలు తీసుకుంటామని డైనింగ్ హాల్ కొరకు ఎస్టిమేషన్ వేయాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా ఇంటర్మీడియట్ వరకు కొనసాగేందుకు చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.రాబోయే రోజుల్లో అనకాపల్లి జిల్లాలో విద్యాభివృద్ధితో పాటు వేలల్లో ఉద్యోగ అవకాశాలు సృష్టించబడతాయని, యువతకు ప్రేరణగా మారుతుందని అన్నారు.ప్రతి ఆడపిల్లకు చదువుకు సమాన అవకాశాలు ఇవ్వటనికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయన్నారు.ఈ సందర్భంగా పాఠశాలలో స్మార్ట్ తరగతులు రూపంలో చక్కటి అవకాశం కల్పించిన ఒ ఎన్ జి సి సంస్థ వారికి ఎంపీ సిఎం రమేష్ కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసారు. కార్యక్రమంలో చైర్మన్లు పీలా గోవింద సత్యనారాయణ,,బత్తుల తాతయ్య బాబు,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్,డీసీఎంఎస్ చైర్మన్ బాలాజీ , బిజెపి రాష్ట్ర కార్యదర్శి కేతినేని సురేంద్రమోహన్ ,, బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపూడి పరమేశ్వర రావు , పొన్నగంటి అప్పారావు , కూటమి నాయకులు మరియు డీఈఓ అప్పారావు నాయుడు , పాఠశాల హెడ్మాస్టర్ స్వర్ణ కుమారి, కేజీబీవీఎస్ఓ చంద్రకళ , ఉపాధ్యాయులు విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

## విశాఖ ఉత్తర నియోజకవర్గంలో వై.యస్.ఆర్ వర్ధంతి

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



వై.యస్.ఆర్ విగ్రహానికి ఘననివాళులర్పించిన - కె.కె రాజు దివంగత ముఖ్యమంత్రి వర్యులు, మహానేత స్వర్గీయ డా" వై.యస్ రాజశేఖరరెడ్డి 16వర్ధంతి సందర్భంగా విశాఖ ఉత్తర నియోజకవర్గంలో పలు ప్రాంతాల్లో ఆయనకు ఘన నివాళులర్పించారు. పేదలందరికీ సంక్షేమ పథకాలను అందించిన మహనీయుడు వైఎస్సార్ అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు గుర్తు చేసుకున్నారు.ఈ మేరకు జీవీఎంసీ 55వ వార్డు పరిధి ధర్మానగర్ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద నిర్వహించిన వైయస్సార్ 16వర్ధంతి కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు, విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు పాల్గొని వై.యస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పాలాభిషేకం చేసి,పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.వైసిపి క్యాడర్ నిత్యం ప్రజల సమస్యలపై దృష్టి సారించాలని కెకె రాజు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్,55వార్డు కార్పొరేటర్ కె.వి.యన్ శశికళ,14వార్డు కార్పొరేటర్ కె.అనిల్ కుమార్ రాజు,కో-ఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు,మాజీ కార్పొరేటర్ పామోటి బాబ్జి,వార్డు అధ్యక్షులు దుప్పలపూడిశ్రీనివాసరావు,సుకుమార్,సీనియర్ నాయకులు పేడాడ రమణికుమారి,బొగ్గు శ్రీను,సప్పంగి శ్రీను,అంబటి శైలేష్,యం.సునీల్,శ్రీదేవి వర్మ,ఎర్రంశెట్టి శ్రీనివాసరావు,వై.సింద్దార్ధ,గంగా మహేష్,సొండి సురేష్,బద్రి,యడ్ల శ్రీనివాసరెడ్డి,లక్ష్మీ,కరుణ,జామి దాసు, పోలారావు,శ్రీకాంత్ రెడ్డి,నాగలక్ష్మీ, సంతోష్, జె.శ్రీనివాసరెడ్డి, గౌస్,పోతిన హరి,నూకరాజు,జక్కపూడి సత్యనారాయణ,పద్మశేఖర్,రాఘవులు,గోపి,బాధ శ్రీను,లక్ష్మణ్,యన్.ఈశ్వరవు,మువ్వల సంతోష్,బొట్ట రాజు, సాయి.బోలోక,రాంబాబు, అశోక్,సురేష్, రమేష్, సౌజన్య,దివాకర్ రెడ్డి,యన్.వి రమణ,బుల్లిబాబు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిరాశ్రయులకు న్యాయ సహాయాన్ని అందిస్తా- అడ్వకేట్ చెన్నా ప్రమోదిని

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, జీవీఎంసీ సంయుక్త ఆధ్వర్యంలో పెదవాల్తేర్ లోగల పట్టణ నిరాశ్రయుల వసతి గృహంలో సంస్థ మేనేజ్మెంట్ మీటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అడ్వకేట్ చెన్నా ప్రమోదిని ఆత్మీయ అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, జీవీఎంసీ సారథ్యంలో నిర్వహిస్తున్న నిరాశ్రయుల వసతి గృహం సేవలను కొనియాడారు. సంస్థకు ఏ సందర్భంలో నైనా న్యాయ సహాయం కావాలన్నా తనను సంప్రదించాలని సూచించారు. కొన్ని ముఖ్యమైన న్యాయ చట్టాలపై సభలో అవగాహనను కల్పించారు. అనంతరం రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు, పట్టణ నిరాశ్రయుల గృహం ప్రతినిధులు, ఎంవిపి పోలీసులు, రెడ్ క్రాస్ సొసైటీ సెక్రటరీ రవికుమార్, వసతి గృహం మేనేజర్ మురళీ, ఆనందరావు, భాస్కర్, సంస్థ సిబ్బంది తదితరులు లాయర్ చెన్నా ప్రమోధినిను ఘనంగా సన్మానించారు.

## పవన్ కళ్యాణ్ అశయాలకు అనుగుణంగా ముందుకు సాగుతాం

### 300 మందికి పైగా పారిశ్రామికవేత్తలు రక్తదానం

### రాయల్ బిజినెస్ నెట్ వర్క్ అధ్వర్యం లో నిర్వహణ

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి. జనసేన పార్టీ అధినేత, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అశయాలకు అనుగుణంగా ముందుకు సాగుతామని రాయల్ బిజినెస్ నెట్ వర్క్ ప్రతినిధులు ప్రతినబూనారు. పవణ్ కళ్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా మంగళవారం మధురవాడ లో ఎస్.వి.ఎల్.ఎన్ పర్నీచర్ వరల్డ్ వద్ద ఆర్.బి.ఎన్ అధ్వర్యం లో మహా రక్తదాన శిభిరాన్ని నిర్వహించారు. వందేభారత్, పస్ట్ బ్లడ్, విజయశ్రీ బ్లడ్ సెంటర్ల అధ్వర్యం లో వివిధ రంగాలకు చెందిన చిన్న ,,మధ్య తరహా పారిశ్రామిక వేత్తలు సుమారు 300 మందికి పైగా రక్తదానం చేసారు. వీరంతా రాయల్ బిజినెష్ నెట్ వర్క్ లో వివిధ చాప్టర్ లలో వ్యాపార రంగం లో కొనసాగుతూ నిరంతరం అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ రక్తదాన శిభిరాన్ని కాలుష్య నియంత్రణ మండలి సభ్యులు, పంచకర్ల సందీప్, జనసేన ఉత్తర సమన్వయకర్త పసుపులేటి ఉషాకిరణ్, కార్పోరేటర్ పెద్దిశెట్టి ఉషశ్రీ, సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి డాక్ యార్డ్ కే టి బి అసోసియేషన్ గౌరవాధ్యక్షులు గంట్ల శ్రీనుబాబులు గౌరవ అతిధులుగా హాజరై మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ పుట్టిన రోజున మహా రక్తదాన శిభిరం ఏర్పాటు చేసిన నిర్వాహకులు ఎంతోమందికి ప్రాణదాతలుగా నిలవడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమం లో ఆర్.బి.ఎన్ పౌండర్స్ డా.కర్రి స్వామి, పి.నవీన్, ఉమామహేష్, పోటు మహేష్, అర్గనైజర్లు బంటుపల్లి సంతోష్, శివాజీ, ఎడ్ల శ్రీను, దొంతల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేసిన సీ.ఐ

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం యూరియా ఎరువు మందుల అక్రమ నిల్వలనే పద్యంలోసీఐ పి సుబ్బారావు ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని పలు ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీలు చేయడం జరిగింది..ఈ సందర్భంగా సిఐ ఆయా షాపుల్లో రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పరిమితికి మించి దుకాణాల్లో యూరియా నిల్వలు ఉన్న లేక ప్రభుత్వ ధరలకు విరుద్ధంగా వ్యవహరిస్తే అటువంటి వారిపై.కఠినచర్యలు.తీసుకుంటామని హెచ్చరించారు. ఈ పట్టణ ఎస్ఐ సైదుబాబు పాల్గొన్నారు

## ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమం

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం పట్నంలోని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి దివంగత నేత.డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల హృదయాల్లో ఆయన కీర్తి ప్రతిష్టలు ఎప్పటికీ చిరుస్మనీయంగా ఉన్నాయని మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ అన్నా రాంబాబు కొని ఆడారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి, వర్ధంతి సందర్భంగా పట్టణంలోనిగడియార స్తంభం వద్ద మరియు తూర్పు వీధిలోని. జువ్విచెట్టు దగ్గర వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూలమాల వేసి ఘనంగా, నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైసిపి రాష్ట్ర మైనార్టీ అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి సంక్షేమ వారిధిగా మారి పేదలకు బాసటగా నిలిచారని కొనియాడారు. రాష్ట్రంలో మళ్లీ రాజన్న రాజ్యం తీసుకువచ్చేందుకు ప్రతి కార్యకర్త నాయకులు అందరూ కష్టపడి పనిచేయాలని కోరారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి సంక్షేమ పథకాలను కొనసాగించి ఆయన తనయుడిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి.ఆదర్శంగా నిలిచారని ఆయన కొనియాడ్డారువైసీపీ హయాంలో అమలు చేసిన పథకాలను మరోసారి రాష్ట్ర ప్రజలు గుర్తుచేసుకొంటున్నారని, మళ్లీ జనంలోకి వెళ్లి మీరు బాసటగా ఉంటానని హామీ ఇస్తే ప్రజలకు అభయం దొరికినట్లు ఉంటుందనిహౌస్ మొహిద్దిన్ ఈ సందర్భంగా తెలియజేశారు. కూటమి పాలనతో విసిగిన ప్రజలు మీ రాకకోసం ఎందురు చూస్తున్నారని జగన్ మోహన్ రెడ్డి తో గౌస్ మోహిద్దీన్ తెలిపారని ఆయన అన్నారు. కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## దివంగత నేత డాక్టర్ రాజశేఖర్ రెడ్డి 16 వర్ధంతి

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం పట్టణంలో గడియార స్తంభం సెంటర్లో గల.దివంగత నేత.స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16 వ వర్ధంతి సందర్భంగా ఆయన .విగ్రహంనీకి. పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇమ్రాన్ మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి అంటే మనకు గుర్తు వచ్చేది అభివృద్ధి సంక్షేమం.ఆయన ప్రవేశ పెట్టిన పథకాలు ఒక సామాన్యుడు ఒక ప్రమాదం జరిగి రోడ్డు మీద పడితే దిక్కుతోచని పరిస్థితిలో ఉన్న వ్యక్తిని సహాయం చేయటానికి కూడా ఎవరి రాణి.పరిస్థితి ఈ విషయం.తెలుసుకున్న వైయస్సార్ 108 అంబులెన్స్ ను ప్రవేశపెట్టారు అలాగేమైనార్టీలకు నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించారు వృద్ధులకు వృద్ధాపింఛన్ అందజేసిన ఘనత వైఎస్ఆర్ కే దక్కుతుందనిఅలాగే పట్టణంలోని ముస్లింల కోసం షాది ఖానా నిర్మాణానికి స్థలాన్ని కేటాయించారు కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా మైనార్టీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ షేక్ మహబూబ్ వలి తర్లపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ హుస్సేన్ మరియు షేక్ యూసుఫ్ షేక్ ఇమ్రాన్ సయ్యద్ ముజీబ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు అభిమానులు మరియు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## డాక్టర్ వైఎస్సార్ కీర్తి,ప్రతిష్టలుచిరస్మరణీయం

### మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జి అన్నా రాంబాబు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం టౌన్ గడియార స్తంబం సెంటర్ మరియు జువ్వి చెట్టు సెంటర్ నందు వైయస్సార్ వర్ధంతి. ప్రజలకోసం జీవించి,ప్రజల కోసం పోరాడి.. ప్రజలహృదయలలో శాస్వితంగా నిలిచిన వైయస్సార్ కార్యక్రమలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డాక్టర్ రాజశేఖర్ రెడ్డికి ప్రజల హృదయాల్లో ఆయన సముపార్జించిన కీర్తి,ప్రతిష్టలు ఎప్పటికీ చిరస్మరణీయంగా వుంటాయని మాజీ ఎమ్మెల్యే, వైయస్సార్ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జి అన్నా రాంబాబు అన్నారు డా.జయంతి సందర్భంగా మార్కాపురం టౌన్ లోని గడియార స్తంబం సెంటర్ మరియు జువ్వి చెట్టు దగ్గర ఉన్న వైఎస్సార్ విగ్రహల వద్ద జరిగిన కార్యక్రమంలో అన్నా రాంబాబు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి.ఆంధ్రప్రదేశ్. రాష్ట్రానికి.అందించినసుపరిపాలన,సేవలను ఆయన వివరించారు ఆయన ఆశయాల సాధనే మన కర్తవ్యంగా వైయస్సార్ ప్రతి.కార్యకర్తల.పని.చేయాలన్నారు.సామాన్యుల కోసం పోరాడడమే రాజన్నకు.మనం.సమర్పించే.ఘూననివాళి.అన్నారు.కార్యక్రమ.లో స్థానిక నాయకులు,కార్యకర్తలు పేద్ద ఎత్తున పాల్గొన్నారు.

## యాచవరంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం పెద్ద యాచవరం, నాయుడు పల్లి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని కే బుజ్జి బాయ్ క్షేత్ర సందర్శన చేసి ప్రస్తుతం కంది, పత్తి పంటలు ఎక్కువగా సాగులో ఉన్నాయి కావున కంది పంటలో ఆకు చుట్టు పురుగు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది కావున దీనిని సకాలంలో గుర్తించి నివారణకుమోనోక్రోటోపాస్ -1.6 మిల్లీలీటర్లు 1 లీడర్ నీటికి లేదా క్వినాల్ పాస్ -2మిల్లి లీటర్లు 1 లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి



అని సూచించారు. పత్తిలో రసం పీల్చే పురుగుల నివారణకు తొలి దశలో వేప గింజల కషాయం లేదా1500 పి పి ఎం వేప నూనె 5 మిల్లీలీటర్ల ను ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలి అని రైతులకు తెలియజేశారు. పంట వేసిన ప్రతి రైతు పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

# ఏలేరు ప్రాజెక్టు ప్రధాన కాలువను హెచ్చరికలు లేకుండా అధిక నీరును విడుదల చేసిన అధికారిపై తక్షణం చర్యలు తీసుకోవాలి....

## ప్రమాదంలో మృతి చెందిన మహిళల కుటుంబాలను ప్రభుత్వమే ఆదుకోవాలి....

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం





ఏలేశ్వరం నగర పంచాయతీపరిధిలో ఉన్న ఏలేరు ప్రధాన కాలవలో ఒక మహిళ మరోబాలిక మరణించడానికి ప్రధాన కారణం ఏలేరు ప్రాజెక్టు కెనాల్ అధికారియే బాధ్యత వహించాలని సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి నాయకులు కోసిరెడ్డి గణేశ్వరరావు ఒక పత్రిక ప్రకటన మంగళవారం విడుదల చేశారు. ఏలేరు ప్రధాన కాలువలో జారి పడిపోవడానికి గల కారణం ఏలేరు ప్రాజెక్టు కెనాల్ అధికారులు నిర్లక్ష్య వైఖరియే నని తీవ్రంగా విమర్శించారు. ఏలేరు రిజర్వాయర్ ప్రాజెక్టు నుండి కెనాల్ గేట్లు ఎత్తి నీరు వదిలేటప్పుడు ఏటువంటి హెచ్చరికలు ప్రకటనలుచేయకపోవడం వలననే ఏలేశ్వరం మందుల కాలనీకి చెందిన పెంద్ర కుమారి (12) పెంద్ర లక్ష్మి (36)మహిళలు మరణించారని పోసి రెడ్డి గణేష్ ఆందోళన వ్యక్తం చేశారు. నగర పంచాయతీ అధికారులు ఇసుక నిమిత్తం డబ్బులు వసూలు చేస్తారు.కానీ ఇసుక తీసిన గోతులను పూడ్చకుండా ప్రజల ప్రాణాలలతో చెలగాటం ఆడుతున్నారు. ఏలేశ్వరం గ్రామనికి చేరి ఉన్న ప్రధాన కాల్వ లో ప్రజలు తిరుగుతున్న చోట ఎటువంటి ఇనప కంచెలు నిర్మాణం చేయకపోవడం ఒక ఎత్తైతే కనీసం ప్రజలకురక్షణగా ఎటు వంటి చర్యలు తీసుకోలేకపోవడమే. దీనిపై ప్రభుత్వ అధికారులు కాకినాడ జిల్లా కలెక్టర్ ఈ విషయం పై సమగ్ర దర్యాప్తు జరిపి ఈ మరణాల కారణమైన వారిపై తగు చర్యలు తీసుకుని ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకుంటూ సంబంధిత అధికారిపై శాఖ పరమైన చేపట్టాలని డిమాండ్ చేశారు. ఏలేరు అధికారిపై పూర్తి బాధ్యత ప్రభుత్వం వహించి ఏలేరు ప్రాజెక్టు కెనాల్ అధికారి పై తగు చర్యలు తీసుకోవాలన్నారు. తక్షణం ప్రభు త్వం ఈ ప్రమాదం లో మరణించిన పెంద్ర కుమారి, పెంద్ర లక్ష్మి. కుటుంబాలను ప్రభుత్వమే బాధ్యత వహించి ఆదుకో వాలని సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి నాయకులు కోసిరెడ్డి గణేశ్వరరావు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## ప్రజా పంపిణీ వ్యవస్థలో పారదర్శకత కోసమే స్మార్ట్ కార్డుల పంపిణీ.. ఎమ్మెల్యే సత్య ప్రభ



ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు

ప్రత్తిపాడులోని పాత ఎమ్మార్వో కార్యాలయ ఆవరణలో తహసీల్దార్ అధ్యక్షతన నిర్వహించిన "క్యూ ఆర్ కోడ్ ఆధారిత స్మార్ట్ కార్డుల పంపిణీ" కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే శ్రీమతి వరుపుల సత్య ప్రభ రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థలో అక్రమాలకు చెక్ పెట్టేందుకే కూటమి ప్రభుత్వం స్మార్ట్ కార్డులను తీసుకువచ్చిందని అన్నారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధితో పాటు ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అన్నారు. ప్రజలందరూ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్డియే కూటమి శ్రేణులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల గుండెల్లో ఆశాజ్యోతి మాజీ ముఖ్యమంత్రి వై. ఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రత్తిపాడు నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జ్ ముద్రగడ గిరిబాబు





ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలం లోని సి.రాయవరం గ్రామంలో సర్పంచ్ గుమ్ములూరి నాగ వెంకటరమణ జగదీశ్వరి ఆధ్వర్యంలో దివంగత నేత,మాజీ ముఖ్యమంత్రి వైయస్.రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రత్తిపాడు నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జ్ ముద్రగడ గిరిబాబు హాజరయ్యారు. తొలుత వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముద్రగడ గిరిబాబు మాట్లాడుతూ ప్రజల గుండెల్లో ఆశాజ్యోతి వైయస్సార్ అని, ఆయన ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ,108,104, ఫీజు రియంబర్స్మెంట్ వంటి పథకాలను ప్రవేశపెట్టిన మహోన్నత వ్యక్తి అని, అందుకే ఆయన ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు గొల్లపల్లి కాశీబాబు,వైసిపి మండల అధ్యక్షుడు గొల్లపల్లి సురేష్, ఎంపీటీసీ విసనగిరి ప్రసాద్, ఎర్రవరం సర్పంచ్ బీశేటి అప్పలరాజు గుమ్ములూరి కనకయ్య,పలివెల సుబ్బారావు,పొలం వెంకటేశ్వరరావు, తొట్టిపూడి కృష్ణ, పలివెల రాంబాబు, గుమ్ములూరి సురేష్ పద్మరాజు,గజ్జి సత్తిబాబు,బదిరెడ్డి పేరబ్బాయి,బొట్టా అప్పారావు,గుల్లంపూడి గంగాధర్, మహిళా అధ్యక్షురాలు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఒంటిమిట్టలో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

### రాజంపేట జనసేన పార్టీ పార్లమెంట్ సమన్వయకర్త అధికారి కృష్ణ, యువ నాయకుడు మాడ జయకృష్ణ




ప్రజాభూమి ఒంటిమిట్ట:

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినాయకుడు, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఒంటిమిట్టలో మంగళవారం నాడు ఘనంగా జరిగాయి. జనసేన రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త అతికారి కృష్ణ, ఒంటిమిట్ట యువ నాయకుడు మాడ జయకృష్ణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం బ్రహ్మాండంగా నిర్వహించబడింది. జనసేన కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని పవన్ కళ్యాణ్ పై తమ ప్రేమాభిమానాలను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన అతికారి కృష్ణ మాట్లాడుతూ %-% "పవన్ కళ్యాణ్ గారి రాజకీయ ప్రస్థానం ప్రజల కోసమే. ఆయన ఆశయ సాధనకు ప్రతి జనసైనికుడు తన వంతు పాత్ర పోషించాలి. రాష్ట్రంలో మంచి పాలన, అభివృద్ధి, సాధారణ ప్రజల సంక్షేమం కోసం ఆయన చేస్తున్న కృషిని అందరం ఆదర్శంగా తీసుకోవాలి" అని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక నాయకులు కొమర వెంకట నరసయ్య, కాంట్రాక్టర్ ఎస్.వి. రమణ, మామిళ్ల ఈశ్వరయ్య, డాక్టర్ కృష్ణ, మోదుగుల నరసింహులు, పామూరు సుబ్రహ్మణ్యం , పత్తి సుబ్బరాయుడు తదితరులు పవన్ కళ్యాణ్ నాయకత్వాన్ని కొనియాడారు. పవన్ కళ్యాణ్ వంటి నేతలే రాజకీయాల్లో నిజమైన మార్పు తేవగలరని వారు అభిప్రాయపడ్డారు. పవన్ కళ్యాణ్ ఒక తుఫాన్ లాంటి వ్యక్తి అని కొమర వెంకట నరసయ్య వ్యాఖ్యానించారు. ఆయన ప్రజల హృదయాల్లో చిరస్మరణీయ స్థానాన్ని సంపాదించారని, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ప్రజలు పవన్ కళ్యాణ్‌ను కేవలం రాజకీయ నేతగానే కాకుండా ప్రజల సమస్యలతో మమేకమయ్యే యోధుడిగా భావిస్తున్నారని అన్నారు.వేడుకల్లో జనసేన కార్యకర్తలు, స్థానిక యువత భారీ సంఖ్యలో పాల్గొన్నారు. నినాదాలు, పాటలతో వేదిక సందడిగా మారింది. పవన్ కళ్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కార్యకర్తలు కేక్ కట్ చేశారు,

## పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన బార్లపూడి క్రాంతి





ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు

ప్రత్తిపాడు లో జనసేన అధినేత , రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్జన్మ దినం సందర్భంగా ప్రత్తిపాడు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు,రొట్టెలు పంపిణి కార్యక్రమాన్ని జనసేన మహిళ నేత బార్లపూడి క్రాంతి(ముద్రగడ పద్మనాభరెడ్డి కుమార్తె ) చేసారు. ఈ సందర్భంగా క్రాంతి మీడియాతో మాట్లాడుతూ తమ పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ కు జన్మ దిన శుభాకాంక్షలుతెలిపారు. జనసైనికులకు మంగళవారం పెద్ద పండగ నిర్వహించారు. అన్నదానాలు,మెడికల్ క్యాంపులు, రక్త దానం, నిత్యావసర సరుకుల పంపిణీఅన్ని విధాల సేవా కార్యక్రమాలు జనసైనికులు చేసారు. రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుఇస్తారని వార్తలు వస్తున్నాయి అని మీడియా ప్రతినిధులు అడగ్గా పవన్ కళ్యాణ్ ఆశీస్సులు తో,ఆదేశాలతో ఏ పదవి ఇచ్చినా ,న్యాయం చేయాలని ఆలోచనతో వున్నాను అని బార్ల పూడి క్రాంతి చెప్పారు.

## మానవత్వం చాటుకున్న సచివాలయం ఉద్యోగి కంప్యూటర్ డేటా ఆపరేటర్ రాజ్ కుమార్



ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో 15 వార్డు మోహన్ నగర్ తొమ్మిదవ సచివాలయం ఉద్యోగ విధులు నిర్వహిస్తున్న వార్డు అడ్మిషన్స్ కంప్యూటర్ డేటా ఆపరేటర్ కోరుబిల్లి రాజకుమార్ ఈరోజుఎన్టీఆర్ వృద్ధాప్యం పెన్షన్ మోహన్ నగర్ సంబంధించి రూత్తుల పాపయ్య దొరకాకినాడ ప్రైవేట్ హాస్పిటల్లో అనారోగ్యం కారణంగా ట్రీట్మెంట్ తీసుకుంటున్నారు ఈ సమయంలో అతనికి ఇవ్వాల్సిన వృద్ధాప్య పెన్షన్ హాస్పిటల్ కి వెళ్లి 15వ వార్డు అడ్మిషన్, డేటా ఆపరేటింగ్ సెక్రటరీ కోరుబిల్లి రాజ్ కుమార్ తొమ్మిదో సచివాలయం ఉద్యోగి రూత్తుల పాపి య దొర కి వృద్ధాప్యం పెన్షన్ ఇచ్చి ఆయనకు ఉన్న మానవత్వం చాటుకున్నాడు, ఉద్యోగం యొక్క విధులను సక్రమంగా నిర్వహించి ప్రతి ఒక్కరికి పెన్షన్ అందేలా చెయ్యాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూచనల మేరకు వృద్ధాప్య పెన్షన్ వికలాంగుల పెన్షన్, ఒంటరి మహిళ పెన్షన్, ఎక్కడ ఉన్నా సరే వాళ్లకి దగ్గరికి వెళ్లి పెన్షన్ ఇవ్వాలని అన్నారు. అదేవిధంగా ఈరోజు వృద్ధాప్య పెన్షన్ కాకినాడ ప్రైవేట్ హాస్పిటల్లో ట్రీట్మెంట్ తీసుకుంటున్న రూత్తుల పాపయ్య దొరికి పెన్షన్ ఇచ్చి మానవత్వాన్ని చాటుకున్నాడు..

## ఘనంగా డిప్యూటీ సీఎం పుట్టిన రోజు వేడుకలు

### - పవన్ కళ్యాణ్ ఒక వ్యక్తి కాదు ఒక శక్తి - జనసేన పార్టీ నాయకులు దాసరి రవిశంకర్





ప్రజాభూమి,వేంపల్లె

జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఒక వ్యక్తి కాదని, ఆయన ఒక శక్తి అని పులివెందుల నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ దాసరి రవిశంకర్ పేర్కొన్నారు. మంగళవారం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా దాసరి రవిశంకర్ కార్యాలయంలో జనసేన సైనికులతో కలిసి దాసరి రవిశంకర్ కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ వేడుకలో ఆయన అభిమానులకు, కార్యకర్తలకు ఉత్సాహం నింపుతూ పవన్ కళ్యాణ్ కు హృదయపూర్వకంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చక్రాయపేట మండలం కె.వడ్డెపల్లె గ్రామంలో దాసరి రవిశంకర్ ఆద్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. అనంతరం దాసరి రవిశంకర్ ఆద్వర్యంలో కె. వడ్డెపల్లె గ్రామంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దాసరి రవిశంకర్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ కేవలం రాజకీయవేత్త మాత్రమే కాదు, ప్రజల మనసు గెలుచుకున్న నిజమైన నాయకుడు అని ప్రశంసించారు. సమాజంలోని బలహీన వర్గాల కోసం పోరాడుతూ, తన వ్యక్తిగత సౌకర్యాలను పక్కన పెట్టి ప్రజాసేవనే ధ్యేయంగా తీసుకుని ముందుకు సాగుతున్నారని తెలిపారు. ఆయన మాటల్లోనే కాదు, పనుల్లోనూ నిజాయితీ స్పష్టంగా కనిపిస్తుంది. ఇటువంటి నాయకుడు ఈ తరం యువతకు ఒక స్ఫూర్తి. ఆయన ఉన్నతమైన ఆలోచనలు, త్యాగం, క్రమశిక్షణతో కూడిన జీవనశైలి ప్రతి ఒక్కరిని ప్రభావితం చేస్తుందని అన్నారు. ఇలాంటి నాయకుడి పుట్టిన రోజును జరుపుకోవడం ప్రతి ఒక్కరికి గర్వకారణమని దాసరి రవిశంకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు నాగమల్లిఖార్జున, హరినాద్, వెంకటేష్, కిరణ్, దశరథ, రమేష్ బాబు, తిరుమలేసు, వేణుగోపాల్, లోకేష్, వీర మహిళలు శ్వేత, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్య లో "ఆండ్రాయిడ్ అప్లికేషన్ డెవలప్మెంట్" పై ఐదు రోజుల వర్క్‌షాప్




ప్రజా భూమి గండేపల్లి.

గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ & డేటా సైన్స్ విభాగం, సిఎస్ఐ స్టూడెంట్ చాప్టర్ ఆధ్వర్యంలో ఏపీఎస్ఎస్‌డీసీ సహకారంతో రెండవ సంవత్సరం ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ & డేటా సైన్స్ విద్యార్థుల కోసం "ఆండ్రాయిడ్ అప్లికేషన్ డెవలప్మెంట్" పై ఐదు రోజుల వర్క్‌షాప్ ప్రారంభించడం జరిగింది. ఈ కోర్సుకు ఏపీఎస్ఎస్‌డీసీ ఎగ్జిక్యూటివ్ టెక్నికల్ ట్రైనర్ ఎస్. వరప్రసాద్ రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరిస్తారు. విద్యార్థులు మొబైల్ అప్లికేషన్ల రూపకల్పన, అభివృద్ధి మరియు పరీక్ష ప్రాక్టికల్ నైపుణ్యాలు పొందడమే ఈ కార్యక్రమ లక్ష్యం. ప్రారంభ కార్యక్రమంలో డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ ఎం. శ్రీనివాస రెడ్డి, వైస్ ఛాన్సలర్ డాక్టర్ బి. శ్రీనివాస్, ప్రో వైస్ ఛాన్సలర్ (అకాడెమిక్స్) డాక్టర్ ఎస్. రమాశ్రీ, ప్రో వైస్ ఛాన్సలర్ (ఇంజినీరింగ్ & సైన్స్) డాక్టర్ ఎ. రమేష్, రిజిస్ట్రార్ డాక్టర్ జి. సురేష్, అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం.వి. రాజేష్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగం హెడ్ డాక్టర్ మాకినీడి రాజా బాబు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ వి. సతీష్ కుమార్ మరియు ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

## మాకు కూడా నిత్యవసర సరుకులు ఇవ్వండి వరదల వలన ఉపాధి కోల్పోయాం.



ప్రజాభూమి, వి.ఆర్.పురం,

శబరి గోదావరి వరదల కారణంగా ఉపాధి కోల్పోయామని రేఖపల్లి ఎస్సీ కాలనీ హ్యాబిటేషన్కు సంబంధించిన గ్రామస్థులు తహసిల్దార్ సరస్వతి కి మంగళవారం వినతిపత్రం అందజేశారు. వరదలు వచ్చి నెల రోజుల అవుతుందని ఇప్పటికి కూలిపని లేక అనేక ఇబ్బందులు పడుతున్నామని ఆమెకు తెలిపారు. రేఖపల్లి ఎస్సీ కాలనీకి మూడు వైపుల నీరు వచ్చిందని వరద సహాయక సరుకులు, డబ్బులు అందజేయాలని ప్రభుత్వం వరద పరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు గోలి సత్తిబాబు, చీమల మోహన్ రావు, బిళ్ళ నాగేష్, సూదిపాక ముత్తయ్య, మేడిపల్లి లక్ష్మణ్, కోట్ల సాయిబాబు, పెదపెట్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మగ మృతదేహం లభ్యం

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



మంగళవారం ఉదయం సుమారు 10 గంటల సమయంలో వి.ఆర్ పురం మండలం, చిన్న మట్టపల్లి పంచాయతీ పరిధిలోని ప్రతిపాక గ్రామ శివారులోని ఒక గుర్తుతెలియని మగ మృతదేహం శబరి నది నుండి కొట్టుకుని వచ్చి బొర్లా ఉన్నదనీ ఎస్ఐ సంతోష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. మృతదేహం వయస్సు సుమారు 30 నుంచి 35 సంవత్సరాలు ఉంటుందని, ఎత్తు 5.2 అడుగులు ఉంటుందని, దుస్తులు ఎరుపు రంగు షార్టు ధరించి, పసుపు మరియు ఎరుపు రంగు గలిగిన ఎడమ చేతికి తాడు, నడుముకు పసుపు ఎరుపు రంగు కలిగిన మొలతాడు ఉన్నదనీ, ఎవరికైనా పై ఒక శవాన్ని గుర్తుపడితే వెంటనే ఈ క్రింది నెంబర్లకు 9490617851, 9599499366 తెలియవలసినదిగా కోరారు. చిన్న మట్టపల్లి పంచాయతీ విఆర్ఓ వినోద్ కుమార్ పిర్యాదుపై కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ పేర్కొన్నారు.

## ఏలేరు నది లో పడి ఇద్దరు మహిళలు మృతి పై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం




ఏలేశ్వరం నగర పంచాయతీ పరిధిలోని 5 వార్డు కి చెందిన ఇరువురు మహిళలు మృతి పై ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ వ్యక్తం చేశారు. ఏలేశ్వరం నగర పంచాయతీలోని మందుల కాలనీకి చెందిన ఇద్దరు మహిళలు ఏలేరు ఏటి కాలువలో ప్రమాదవశాత్తూ పడి ప్రాణాలు కోల్పోయారు. ఇదే గ్రామానికి చెందిన పెంద్ర లక్ష్మి, పెంద్ర కుమారి అనే మహిళలు త్రాగునీరు కోసం కాలువ వద్దకు వెళ్లగా, అనుకోని



పరిస్థితులలో ఏలేరు ప్రాజెక్టు నుండి నీటిని దిగువకు ప్రాంతానికి ఎక్కువ మొత్తంలో విడుదల చేయడంతో ఆ నీటిలో జారిపడి , గల్లంతు అయ్యి,మృతి చెందారు. ఈ విషాదకర ఘటనతో గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. సమాచారం అందుకున్న వెంటనే స్థానిక పోలీసులు, గ్రామస్థులు మృతదేహాలను వెలికితీసి ఏలేశ్వరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయం తెలుసుకున్న ప్రత్తిపాడు ఎమ్మెల్యే సత్యప్రభ హుటాహుటిన ఆసుపత్రికి చేరుకున్నారు. ఆసుపత్రిలో మృతదేహాలను ప్రత్యక్షంగా పరిశీలించిన ఎమ్మెల్యే, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం అక్కడి అధికారులతో మాట్లాడి, బాధిత కుటుంబాలకు అన్ని విధాల సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కష్టసమయంలో ప్రభుత్వం తమతో ఉందని, ధైర్యంగా ఉండాలని ఎమ్మెల్యే సత్యప్రభ కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు.

## ఘనంగా వైయస్ వర్ధంతి

యు.కొత్తపల్లి ప్రజాభూమి



మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి కార్యక్రమాన్ని మండలంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. వాకతిప్పలో మండల పార్టీ అధ్యక్షుడు ఆనాల సుదర్శన, ఉప్పాడ లో మెరుగు ఎల్లాజీ , నాగులపల్లి గ్రామంలో వడిశెట్టి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి 16వ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో రావు చిన్నారావు,కారే శ్రీనివాస్, బొందు రాంబాబు,గోగు బుజ్జి, చొక్కా సింగన్న,గంటా శ్రీనివాస్, ఉమ్మడి శ్యామ్, గొరిసే కాపురెడ్డి, గోపి హరిబాబు, కొప్పిశెట్టి నాగేశ్వరరావు,కొండమూరి కామేశ్వరరావు, కడారి సతీషు, బడే ఆశీర్వాదం, పందిరి బాపిరాజు,గొరిసే సతీష్,రెడ్డి మేక నాని, రాపర్తి శ్రీనివాస్,చొక్కా శివాజీ, కంబాల ధనరాజు, మెరుగు ఎల్లాజీ,పెంకె రాంబాబు,రాపర్తి శ్రీనివాస్, పందిరి చిన్న, కారే కిరణ్,కుమారస్వామి, కంబాల యాకబ్, పెమ్మాడి జాన్ పాల్గొన్నారు

## లేపాక్షిలో ఘనంగా వైయస్సార్ వర్ధంతి వేడుకలు



ప్రజాభూమి, లేపాక్షి

దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి వేడుకలను మండల కేంద్రమైన లేపాక్షిలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. లేపాక్షి మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ సయ్యద్ నిసార్ అహ్మద్ ఆధ్వర్యంలో వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కన్వీనర్ నిసారమ్మద్, మండల ఉపాధ్యక్షులు ఆంజన రెడ్డి లు మాట్లాడుతూ, ఆంధ్ర రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసేందుకు ముఖ్యమంత్రిగా వైయస్ రాజశేఖర్ రెడ్డి పలు ఆనకట్టలను నిర్మించడం జరిగిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత వైయస్ఆర్కే దక్కిందన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి వైయస్సార్ కే సాధ్యమైందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు ప్రభాకర్ గౌడ్, బషీర్, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, హనోక్, మైదుగోళం రామాంజి, బైరాపురం రవీంద్రారెడ్డి, మల్లన్న, నారాయణస్వామి, చలపతి, ఈడిగ శ్రీనివాసులు, బోర్ల ఆంజన రెడ్డి, శ్యాం ప్రసాద్ రెడ్డి, వెంకటేశులు, తిప్పన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ చైర్మన్ ను ఘనంగా సత్కరించిన రామాలయ కమిటీ సభ్యులు



ప్రజా భూమి, లేపాక్షి

మండల పరిధిలోని బిసల మానేపల్లి గ్రామంలో శ్రీరామాలయ కమిటీ సభ్యులు లేపాక్షి వీరభద్రాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కరణం రమానందన్ ను ఘనంగా సత్కరించారు. రామాలయ నిర్మాణంలో చైర్మన్ రమానందన్ ప్రధాన భాగస్వామి అని ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. అనంతరం రమా నందన్ మాట్లాడుతూ, రమా మణి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు సామాజిక కార్యక్రమాలను, ధార్మిక కార్యక్ర మాలను చేపట్టడం జరిగిందన్నారు. అందులో ప్రధానంగా ఆలయాల నిర్మాణానికి తన వంతు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. అందులో భాగంగానే ఆలయ కమిటీ సభ్యులు అడిగిన వెంటనే నిర్మాణంలో తన వంతు ఆర్థిక సహకారాన్ని అందించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యానికి ప్రత్యేక ప్రాధాన్యత

### -రూ.35 లక్షల సీఎం సహాయనిధి ఆర్థిక సహాయం
### -జిల్లా టిడిపి అధ్యక్షులు వడ్డే అంజనప్ప



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం నియోజకవర్గం లో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ప్రజల ఆరోగ్యానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలుగుదేశం పార్టీ శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు వడ్డే అంజనప్ప, మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్ర పేర్కొన్నారు. మంగళవారం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కార్యాలయం వద్ద వివిధ వ్యాధులతో బాధపడుతూ ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేసుకున్న 41 మందికి రూ. 35 లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక సహాయాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ప్రత్యేక చొరవ తీసుకొని 41 మంది బాధితులకు ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయించడం జరిగిందన్నారు. దీనికి తోడు ఎన్టీఆర్ ఆరోగ్య రథం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో సైతం ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. ప్రజల ఆరోగ్యం కోసం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్, కౌన్సిలర్ రాఘవేంద్ర, జయప్ప తదితరులు పాల్గొన్నారు.

## లింగ నిర్ధారణను సమూలంగా నిర్మూలించాలి

### - మహిళా పోలీసులకు డిఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ ఈ.బి. దేవి పిలుపు

ప్రజాభూమి, గుంతకల్లు ప్రతినిధి:

సమాజంలో లింగ నిర్ధారణను సమూలంగా నిర్మూలించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి(డిఎంఅండ్ హెచ్ఓ) డాక్టర్ ఈ.బి దేవి పిలుపునిచ్చారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ ఆదేశాల మేరకు మంగళవారం గుంతకల్లు అర్బన్ సచివాలయాల్లో పనిచేస్తున్న మహిళా పోలీసులకు లింగ నిర్ధారణ నిషేధిత చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ఈ.బీ.దేవి మహిళా పోలీసులను ఉద్దేశించి ప్రసంగించారు. మహిళా పోలీసులకు డెకాయ్ ఆపరేషన్లలో పాల్గొని తద్వారా సమాజంలో లింగ వివక్షత రూపుమాపాలని, అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా ప్రతి మహిళా పోలీసు, ఆరోగ్య , శిశు సంక్షేమ తదితర శాఖలను సమన్వయం చేసుకొని డివిజన్లో ఎక్కడా గర్భస్థ లింగ నిర్ధారణ జరగకుండా చూడాలని కోరారు. అలాగే పిసిపి ఎన్ డిటి చట్టం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ త్యాగరాజు, స్థానిక మున్సిపల్ కమిషనర్ నయీమ్ మహమ్మద్, గుంతకల్లు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి పీపీ యూనిట్ వైద్యులు డాక్టర్ గంగాధర్, డాక్టర్ అరుణ, డాక్టర్ హరిత, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ సత్యనారాయణ, హెల్త్ ఎడ్యుకేటర్ వేణుగోపాల్ ,ఎంఓ అసిస్టెంట్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.



## నిమజ్జనోత్సవంలో జాగ్రత్తలు పాటించాలి

### -ప్రశాంత వాతావరణంలో వేడుకలు నిర్వహించుకోవాలి
### -అన్ని వర్గాలు సహకరించాలి -డి.ఎస్.పి. వీకే మహేష్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని హిందూపురం పట్టణంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకునేందుకు అన్ని వర్గాలు సహకరించాలని హిందూపురం డిఎస్ పి వీకే మహేష్ కోరారు. నిమజ్జనం సందర్భంగా వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసిన సేవా సంఘాలు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. మంగళవారం తన కార్యాలయంలో ఇందుకు సంబంధించి సీఐలు రాజగోపాల్ నాయుడు, ఆంజనేయులు తో కలిసి మార్గదర్శకాలు చేశారు. 4వ తేదీ నిర్వహించే వినాయక నిమజ్జనాన్ని పురస్కరించుకొని హిందూపురంలో ట్రాఫిక్ ను మళ్లించడం జరుగుతుందన్నారు. వినాయక మండపాలు ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులు ఉదయం 10 నుంచి 11 గంటలలోపు గణేష్ విగ్రహాలను నిమజ్జనానికి తరలించాలని సూచించారు. నిమజ్జనం రోజు ఉదయం 10 నుంచి ఔటర్ రింగ్ రోడ్డు ఉన్న ఆటోనగర్, చోళ సముద్రం క్రాస్, సేవామందిరం వద్ద ఫోర్ వీలర్స్, హెవీ వెహికల్స్ వచ్చేందుకు అనుమతులు ఉండవని తెలిపారు. అలాగే రహమత్ పుర, కంచి కామాక్షి కళ్యాణమండపం వద్ద కూడా ట్రాఫిక్ మళ్లించడం జరుగుతుందని చెప్పారు.విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు వహించాలని సూచించారు.వినాయక పాటలు పెట్టె స్పీకర్లు 70 డేసిబల్స్ కంటే లోపు ఉండేలా చూసుకోవాలని, శబ్ద కాలుష్యం వల్ల హృదయ సంబంధిత రోగాలు వచ్చే అవకాశం ఉందని, ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. రాత్రి 12 గంటల తరువాత స్పీకర్లు ఆపు చేయడం జరుగుతుందని తెలిపారు.

నిమజ్జనం సమయంలో ఎటువంటి ఇబ్బందులు ఉన్నా ఫోటోలు తీసి పట్టణ సిఐలు, ఎస్సైలు, తనకు కూడా పంపవచ్చని తెలిపారు. దీనివల్ల పోలీసులు త్వరగా స్పందించి సమస్యను పరిష్కరించడానికి వీలు ఉంటుందన్నారు. నిమజ్జన సమయాల్లో ఎక్కడైనా గొడవలు, అల్లర్లు సృష్టించడానికి ప్రయత్నించినా, గొడవలు జరుగుతున్న ఫోటోలు వీడియోలు తీసి పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. వినాయక నిమజ్జనం సాఫీగా జరగకుండా ఇబ్బందులు కలుగజేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డిఎస్ పి మహేష్ హెచ్చరించారు.నిమజ్జనంలో పాల్గొనే ట్రాక్టర్ల డ్రైవర్లు, లారీ డ్రైవర్లు మద్యం సేవించరాదని, పోలీసు శాఖకు సహకరించాలని, విగ్రహాలను వదిలి వెళ్ళిపోతే అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జనం జరిగేందుకు అన్ని వర్గాల ప్రజలు పోలీసు శాఖతో సహకరించాలని డి.ఎస్.పి కోరారు.

## ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ధర్మవరం పట్టణంలోని కొత్తపేట నందు వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించుకున్నారు.అనంతరం భారీ కేక్ కట్ చేసి,పవన్ కళ్యాణ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా కళాజ్యోతి సర్కిల్ దగ్గర ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరిండెంట్ తో కలిసి పేషెంట్లకు బ్రెడ్లు,ఫ్రూట్స్ పంపిణీ చేశారు. అనంతరం జనసేన పార్టీ నాయకులు బీ.సీ మల్లన్న , జుటూరు వెంకీ మిత్ర బృందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో ముఖ్య అధితిగా చిలకం మధుసూదన్ రెడ్డి పాల్గొని రక్తదానం చేసిన దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసి ప్రశంస పత్రాలు అందజేశారు. మధ్యాహ్నం కొత్తపేట నందు షిరిడి సాయి దేవాలయం దగ్గర అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం చిలకం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని అదేవిధంగా ఆయన ఉన్నత పదవులు సాధించాలని,వారి సేవలు రాష్ట్ర వ్యాప్తంగా కాకుండా దేశవ్యాప్తంగా కూడా చేయాలని తెలియజేశారు.

## గుంతకల్లులో ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

### - ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ

గుంతకల్లు, ప్రజాభూమి ప్రతినిధి:



డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు మంగళవారం గుంతకల్లు పట్టణంలో జనసేన పార్టీ గుంతకల్లు నియోజకవర్గ సమన్వయకర్త వాసగిరి మణికంఠ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గుంతకల్లు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు, పండ్ల పంపిణీ జరిగింది. అనంతరం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగుల స్థితిగతులను తెలుసుకుంటూ.. వారి సమస్యలను సంబంధిత అధికారులకు తెలియజేసి పరిష్కారానికి చొరవ చూపాలని సూచించారు. వైద్యం కోసం ఇతర ప్రాంతాల నుండి వచ్చిన రోగులు జనసేన నాయకులు చేసినసేవను కొనియాడరు. జనసేన శ్రేణులు అందరూ కలిసి కాన్పులు, చిన్నారులు, క్వాలిటీ వార్డులలో యాపిల్ పండ్లు, బ్రెడ్లు వంటివి పంచి పంచారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి వైద్యులు డాక్టర్ జయవర్ధన్ రెడ్డి, వీర మహిళలు బండి చంద్రకళ, సుజాతమ్మ, మాధవి, ఈరమ్మ, షేక్ నూరి, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు బండి శేఖర్, గుంతకల్లు చిరంజీవి యువత అధ్యక్షుడు పాండు కుమార్, జనసేన పార్టీ జిల్లా కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యుడు పవర్ శేఖర్, ఎస్ కృష్ణ, సోహెల్ మైనార్టీ నాయకులు దాదు, ఫిరోజ్ ఖాన్, గౌస్, సమీర్, ఆటో బాష,జనసేన పార్టీ సీనియర్ నాయకులు పూల ఎర్రిస్వామి, ఆటో రామకృష్ణ, ఎంపీ పామయ్య, కథల వీధి అంజి, గాజుల రాఘవేంద్ర, రామకృష్ణ, ఈరన్న, దోసలుడికి మల్లి, రవితేజ, అనిల్ కుమార్, తిమ్మాపురం హరీష్, వన్నూరు స్వామి, వినీత్, సునీల్, మనోజ్, సూరి, గంగాధర్, శ్రీకృష్ణ, అశోక్, కళ్యాణ్, సూర్య, శివ, లోక, శీను, హరీష్, గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

### -కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న జనసైనికులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



అగ్ర కథానాయకులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలతో పాటు కూటమి నాయకులు జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనసేన కార్యకర్తలు బాణసంచా పేల్చి కేక్ కట్ చేసి చిందులు తొక్కుతూ సంబరాలు చేసుకున్నారు. జనసేన జిందాబాద్, పవన్ కళ్యాణ్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఇందులో భాగంగా జనసైనికులు ఈ సందర్భంగా రక్తదాన శిబిరం, అన్నదానం, నిరుపేదలకు బియ్యం ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జ్ ఆకుల ఉమేష్ తో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఎల్లుట్లలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించిన ఏడిఏ పద్మలత

ప్రజాభూమి, పుట్లూరు.



ఎల్లుట్ల గ్రామంలో జిల్లా వనరుల కేంద్రం, రైతు శిక్షణ కేంద్రం అనంతపురం నుండి ఏడిఏ పద్మలత ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ లో అమలు అవుతున్న పథకాల గురించి ఏవో కాత్యాయని రైతులకు తెలియజేశారు. ఏ డి ఏ పద్మలత మాట్లాడుతూ ప్రస్తుతం ఖరీఫ్ లో సాగు అవుతున్న వ్యవసాయ పంటల సాగు గురించి రైతులకు వివరించారు మరియు మేలైన యజమాని పద్ధతులను తెలియజేయడం జరిగింది. కెవికె కృషి విజ్ఞాన కేంద్రం,రేకులకుంట నుండి సైంటిస్ట్ పి. వెంకటరమణ సార్ వారు భూసార పరీక్షలు ఏ విధంగా చేయాలి, ఎంత మోతాదులో ఎరువులు వాడాలి తదితర అంశాలు రైతులకు వివరించారు. తర్వాత మొక్కజొన్న పంటను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని కాత్యాయని, వ్యవసాయ విస్తరణ అధికారి చిన్న నాగిరెడ్డి, వి హెచ్ ఏ కుమార్ రాజా రైతులు పాల్గొన్నారు.

## ఎంపిపి భూమిరెడ్డి ఆధ్వర్యంలో వైయస్ఆర్ కు నివాళులు

ప్రజాభూమి, పుట్లూరు



మహానేత డా,,వైయస్ రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతిని పురస్కరించుకుని ఎంపిపి భూమిరెడ్డి రాఘవరెడ్డి గారి ఆధ్వర్యంలో పుట్లూరు మండల కేంద్రములోని వైయస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన వైయస్సార్ అభిమానులు.ఈ సందర్భంగా పుట్లూరు గ్రామ పంచాయితీ సర్పంచ్ ఓబులేసు మాట్లాడుతూ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడనీ ఆయన సేవలు మరువలేనివని ఆయన ఐదు సంవత్సరాల మూడు నెలలు ముఖ్యమంత్రిగా ఉన్నా కూడా ఆయన చేసిన సేవలు ఇచ్చిన సంక్షేమ పథకాలు ఎనలేనివని ఆయన ప్రవేశపెట్టిన 108, ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్మెంట్, ఋణమాఫీ, మహిళలకు పావలా వడ్డీ, రైతులకు ఉచిత కరెంటు ఇలా చెప్పుకుంటూ పోతే అనేకమైన సంక్షేమ పథకాలను అమలు చేసిన ముఖ్యమంత్రి అని కొనియాడారు. రాజశేఖర్ రెడ్డి మన మధ్య లేకపోవడం ఎంతో దురదృష్టకరమని అయితే ప్రజల్లో ఆయనపై ఎనలేని అభిమానమని అది ఎప్పటికీ పోదని వారసత్వంతో పాటు తను అడుగుజాడల్లో నడుస్తూ తన వారసుడుగా సంక్షేమ పథకాలు అందించి తండ్రికి తగ్గ తనయుడు అనిపించుకున్న మన నేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి మనమంతా అండగా నిలవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ నాగేశ్వరరావు, వీర శేఖర్ రెడ్డి, యం.రవి,పెద్దిరాజు, సూరి,కుళ్ళాయిస్వామి, పవన్, నారాయణస్వామి,జగన్, నారాయణరెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## లేపాక్షి లో ఘనంగా ఉపముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

ప్రజాభూమి, లేపాక్షి



మండల కేంద్రమైన లేపాక్షిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. లేపాక్షి లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆకుల ఉమేష్, కన్వీనర్ బాలాజీ, సీనియర్ నాయకులు లోకేష్ తదితరులు భారీ కేక్ ను కట్ చేసి పవన్ కళ్యాణ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ ఆకుల ఉమేష్ మాట్లాడుతూ, పవన్ కళ్యాణ్ కేవలం నటుడు గానే కాక రాజకీయ నాయకుడిగా ఊహకందనంత ఎత్తు ఎదిగారన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రధాన భూమిక పోషించారన్నారు. నాయకులు,కార్యకర్తల సమన్వయంతో పవన్ కళ్యాణ్ ఉన్నత స్థితికి ఎదగాలని కాంక్షించారు . అనంతరం లేపాక్షి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు బ్రెడ్లు, పళ్ళను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జనసేన నాయకులు కొల్లకుంట శేఖర్, ప్రభుదాస్, నరేష్ బాబు, మల్లికార్జున, నటరాజ్, సురేష్, నరేష్, చంద్ర, సురేష్ బాబు, హనుమంతులతోపాటు అధిక సంఖ్యలో జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అలరించిన మానస నృత్య కళా కేంద్రం ప్రదర్శన

ప్రజా భూమి ధర్మవరం



అరుణాచలం దేవస్థానం వేదిక యందు అరుణాచలేశ్వరునికి నృత్య నీరాజనం అనే కార్యక్రమాన్ని శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణానికి చెందినటువంటి మానస నృత్య కళా కేంద్రం వారు ప్రదర్శించిన నృత్యం అందరిని ఆకట్టుకున్నదని గురువు మానస తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ,ఈ కార్యక్రమంలో మొత్తం 200 మంది చిన్నారులు పాల్గొనడం జరిగిందని, అంతేకాకుండా వివిధ రాష్ట్రాల నుంచి నృత్య కళాకారులు గురువులు విచ్చేయడం ఎంతో ఆనందదాయకమని తెలిపారు. ముఖ్య అతిథులుగా రంగస్థలం సకలవృత్తి కళాకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పెద్ది పోగు ఆనందు విచ్చేసి గురువులు అందరికీ దేవస్థానం శాఖ వారి చేతులు మీదుగా నాట్యరత్న 2025 పురస్కారంతో సత్కరించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా నాట్య ప్రదర్శన చేసిన చిన్నారులు అందరికీ కూడా నాట్య మయూరి 2025 అవార్డు కూడా అందజేశారని తెలిపారు.ఇంతటి గొప్ప కార్యక్రమాన్ని స్వామివారి సన్నిధిలో నిర్వహించడం తమ అదృష్టంగా భావిస్తున్నామని వారు ఆనందాన్ని వ్యక్తం చేశారు. తదుపరి అరుణాచలం దేవస్థానం వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రజాభూమి

వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమ్మయ్య


బుధవారం , 3 సెప్టెంబర్, 2025

## నీటి సరఫరా పైప్ లైన్ లీకేజ్ పనులను పరిశీలించిన కమిషనర్



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల మున్సిపాలిటీకి నీటి సరఫరా పైప్ లైన్ లీకేజ్ అవడంతో సిబ్బంది మంగళవారం మరమ్మత్తులు చేపట్టారు. మున్సిపల్ కమిషనర్ రాముడు ,మున్సిపల్ డి. ఈ. సురేష్ బాబు తో కలిసి నక్కలపల్లి నీటి సరఫరా పైప్ లైన్ లీకేజీ తయారీ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా పైప్ లైన్ లీకేజీని త్వరగా పూర్తి చేసి ప్రజలకు నీరు అందించేలా చూడాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభావంతులను సన్మానించిన తెలుగు శాఖ



ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక వైయస్ఆర్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల లోని తెలుగు శాఖ ఆధ్వర్యంలో నేడు జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ నాగేంద్ర పాల్గొన్నారు. తెలుగు భాషను ప్రజలలో పెంపొందించే భాగంలో కళాశాలలో తెలుగు శాఖ యూనివర్సిటీ పరీక్షలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానించడం ఆనవాయితీగా ప్రారంభించింది. ప్రథమ, ద్వితీయ సెమిస్టర్ లలో యూనివర్సిటీ పరీక్షలలో అవుట్ స్టాండింగ్ గ్రేడ్ సాధించిన విద్యార్థులను ప్రోత్సహించడానికి తెలుగు శాఖ అధ్యాపకురాలు డాక్టర్ నాగలక్ష్మి దేవి ప్రతి సంవత్సరం విద్యార్థులను తన సొంత ఖర్చులతో ప్రోత్సహించడం చాలా ఆదర్శనీయమని కళాశాల ప్రిన్సిపాల్ నాగేంద్ర పేర్కొన్నారు. ఇలాంటి సాంప్రదాయాలను ప్రతి విభాగము చేపట్టినట్లయితే విద్యార్థులలో ఉత్సాహం పెరిగి భవిష్యత్తులో వారు ఉన్నత స్థానాలకు పోవడానికి దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం డాక్టర్ నాగలక్ష్మి దేవి మాట్లాడుతూ తెలుగు శాఖ అనగా మొత్తం కాలేజీకి సంబంధించిందని కాబట్టి అన్ని విభాగాలలో తెలుగు సబ్జెక్టులో అవుట్ స్టాండింగ్ గ్రేడ్ సాధించిన విద్యార్థులను ప్రోత్సహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చరిత్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ బాలకొండ గంగాధర్, గ్రంథాలయ శాఖ అధిపతి మాధవరావు, వాణిజ్య శాస్త్రాధిపతి డాక్టర్ మల్లేశ్వరమ్మ మొదలగు వారు పాల్గొన్నారు.

## ప్రాణదాత అంటేనే వైయస్సార్

### ప్రాణాలు నిలబెట్టిన ప్రాణదాత పేరు మీద రక్తదానం - వికలాంగుడు తేజ



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని వైయస్సార్ ఆడిటోరి యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. అయితే ఈ రక్తదాన కార్యక్రమంలో పులివెందుల పట్టణం క్రిస్టియన్ లైన్ కు చెందిన వికలాంగుడు తేజ రక్తదానం చేసి తన దాతృత్వాన్ని చాటుకున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్ అంటే తనకు ప్రాణమని,ఆరోగ్యశ్రీ తో కొన్ని లక్షల మంది ప్రాణాలను కాపాడిన ప్రాణదాత వర్ధంతి సందర్భంగా ఆయనను స్మరించుకుంటూ రక్తదానం చేయడంలో చాలా సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ఆయన పేరు మీద రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తే ఎప్పుడైనా రక్తం ఇచ్చేందుకు ముందు ఉంటా అన్నారు.

## ఒంటిమిట్టలో వైయస్ రాజశేఖర్ రెడ్డికి ఘన నివాళి

ప్రజాభూమి ఒంటిమిట్ట:

దివంగత ముఖ్యమంత్రి డా. వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతిని పురస్కరించుకుని, ఒంటిమిట్ట మండల కేంద్రంలో గల ఆయన విగ్రహానికి వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నివాళులర్పించారు. విగ్రహానికి పూలమాలలు వేసి, డా. వైఎస్సార్ సేవలను స్మరించుకున్నారు ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి ఇరగం రెడ్డి సుబ్బారెడ్డి మాట్లాడుతూ “పేద విద్యార్థులకు ఉన్నత విద్య అందించేందుకు ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్ సేవలు వంటి ప్రజా ప్రయోజన పథకాలు ప్రారంభించిన ఘనత డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డిదే. ఆయన తనయుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కూడా తండ్రి బాటలో నడిచి, కరోనా సమయంలో రాష్ట్ర ప్రజల ప్రాణాలను కాపాడేందుకు నిరంతరం శ్రమించారు. అలాంటి ప్రజానాయకుడు మరోసారి ముఖ్యమంత్రిగా మారాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం,” అని తెలిపారుఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇతర ప్రముఖులు వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు టక్కోలు శివారెడ్డి రాష్ట్ర మాజీ డైరెక్టర్ ఆకేపాటి వేణుగోపాల్ రెడ్డి మండల ప్రచార విభాగం అధ్యక్షుడు రాజశేఖర్ నాయకులు మేకపాటి నంద కిషోర్ రెడ్డి, బ్రహ్మానంద రెడ్డి, శేషారెడ్డి, కో ఆప్షన్ నెంబర్ మొహమ్మద్ రఫీ, ఆకేపాటి శివారెడ్డి, లంక రామిరెడ్డి, సాంబశివరెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, ముమ్మడి వెంకట కృష్ణారెడ్డి, తిప్పన వీర శంకర్ రెడ్డి, పిడుగు వెంకట శేషారెడ్డి, గంగిరెడ్డి, జంగాల శివశంకర్, నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ నరసింహులు, మాధవరెడ్డి,చామ సుబ్బారెడ్డి,మైనారిటీ నాయకులు సయ్యద్ జాకీర్ హుస్సేన్,సత్తార్, తాజూర్ ప్రజా నాయకుడికి ఘనంగా నివాళులర్పించారు.



## దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి వేడుకలు



ప్రజాభూమి పోరుమామిళ్ల :

బద్వేల్ వైయస్ ఆర్ సిపి అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతి వేడుకలు విశ్వనాథరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా విశ్వనాథ రెడ్డి స్వగృహంలో రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూల మాలవేసి నివాళులర్పించారు. అనంతరం ర్యాలీగా కార్యకర్తలతో ఆయన స్వగృహం నుండి తరలివెళ్లి సెంటర్లోని వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి గజమాల వేసి నివాళులర్పించారు. అనంతరంప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేశారు.దాదాపు 3,000 మందికి పైగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వైయస్ రాజశేఖర్ రెడ్డి చేసిన అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రజల హృదయాలలో చిరస్మనీయంగా నిలిచిపోయాయని ముఖ్యంగా ఆరోగ్యశ్రీ ఉచిత కరెంటు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేశారని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో బద్వేల్ నియోజకవర్గం కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సమగ్ర నివేదికతో సర్వసభ్య సమావేశం కి రావాలి: ఎంపీపీ చల్లా గంగాదేవి



ప్రజాభూమి ,వేముల

మండలంలో నేడు జరిగే మండల సర్వసభ్య సమావేశం కు మండల స్థాయి అధికారులు,ప్రజా ప్రతినిధులు ప్రతిఒక్కరూ తప్పకుండా సమగ్ర నివేదికతో సమావేశం కి రావాలి అని , మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు చల్లా గంగాదేవి వెంకట నారాయణ అన్నారు.మంగళవారం ఉదయం ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ మాట్లాడుతూ మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం , నేడు బుధవారం ఉదయం 10:30 నిమిషములకు, మండల ప్రజా పరిషత్ కార్యాలయం సభా భవనం నందు జరుగును అని ,కావున మండల సాధారణ సర్వసభ్య సమావేశం కు సభ్యులందరూ హాజరుకావాలని మండలం లోని అన్ని శాఖల అధికారులు సమగ్ర నివేదికతో సమావేశం కు రావాలి అని పేర్కొన్నారు. మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సాధారణ సమావేశం కి జెడ్పీటీసీ సభ్యులు, సర్పంచులు మరియు ఎంపీటీసీలు కో ఆప్షన్ సభ్యులు వీలు కలుగజేసుకుని తప్పక హాజరు కావాలన్నారు.ఆయా శాఖల అధికారులు తప్పకుండా సమగ్ర నివేదిక తో సమావేశం కి ,సమయ పాలన పాటించి రావాలన్నారు.మధ్యాహ్నం భోజనం అనంతరం సమావేశం ముగుస్తుంది అని వారు అన్నారు.

## ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు

### - జనసేన పార్టీ నాయకులు పోతిరెడ్డి చలపతి



ప్రజాభూమి, వేంపల్లె

పవన్ కళ్యాణ్ కేవలం రాజకీయవేత్త మాత్రమే కాదు, ప్రజల మనసు గెలుచుకున్న నిజమైన నాయకుడు అని ఇడుపులపాయ మాజీ సర్పంచ్, జనసేన పార్టీ నాయకులు పోతిరెడ్డి చలపతి అన్నారు. మంగళవారం జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా వేంపల్లె మండలం ఇడుపులపాయ గ్రామంలో పోతిరెడ్డి చలపతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేకు ను పులివెందుల నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు డాక్టర్ దాసరి రవిశంకర్, రామకృష్ణ, పోతిరెడ్డి చలపతి లు కలసి కేకు ను కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఒకరినొకరు కేకు ను తినిపించుకుని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా జనసేన సైనికులు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం గర్వకారణమని పోతిరెడ్డి చలపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో రామ్మోహన్, నాగమల్లిఖార్జున, లక్ష్మణ్, వెంకటేష్, గురుసాయి, చంద్రమౌళి, కేసరి, యోగి, మారుతి, ప్రసాద్, లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఒంటిమిట్ట శ్రీకోదండరామాలయ అభివృద్ధిని విజన్-2047లో చేర్చాలని లోకేష్‌ను కోరిన తులసి దిలీప్‌కుమార్



ప్రజా భూమి ఒంటిమిట్ట:

కడప విమానాశ్రయంలో ఆంధ్రప్రదేశ్ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ని ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు తులసి దిలీప్‌కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యంగా ఒంటిమిట్ట శ్రీకోదండరామ స్వామి ఆలయ అభివృద్ధి అంశాన్ని మంత్రివర్యుల దృష్టికి తీసుకువెళ్లారు. చారిత్రక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక ప్రాధాన్యం కలిగిన ఆలయాన్ని రాష్ట్ర అభివృద్ధి ప్రణాళిక ఆంధ్రప్రదేశ్ విజన్%–%2047లో చేర్చి, శాశ్వత అభివృద్ధి చర్యలు చేపట్టాలని తులసి దిలీప్‌కుమార్ మంత్రి లోకేష్ ని కోరారు.తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం పాలనలో ఉన్న సమయంలో ఒంటిమిట్ట మండలంలో ముఖ్యంగా ఆలయానికి వెళ్లే రహదారులు, పుణ్యక్షేత్రంలో ఏర్పాటైన సదుపాయాలు పర్యాటకులను ఆకర్షించేలా ఉన్నాయని పేర్కొన్నారు.ప్రత్యేకంగా ఒంటిమిట్ట చెరువుకు శాశ్వతంగా నీరు అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన లోకేష్ గారిని కోరారు. చెరువుకు మహర్దశ కల్పించబడితే ఒంటిమిట్ట మండల వ్యవసాయం, తాగునీటి అవసరాలు తీర్చడమే కాకుండా, పర్యాటకానికి కూడా అనుకూలమవుతుందని అభిప్రాయపడ్డారు. చెరువు అభివృద్ధి ద్వారా వేలాది మంది రైతులకు ప్రాణాధారమైన నీరు అందుతుందని, దీని కోసం ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.**పర్యాటక కేంద్రంగా ఒంటిమిట్ట** రామాలయం చుట్టుపక్కల మౌలిక వసతులు, పర్యాటక సౌకర్యాలు అభివృద్ధి చేస్తే ఒంటిమిట్ట క్షేత్రం జాతీయ స్థాయి పుణ్యక్షేత్రంగా నిలుస్తుందని దిలీప్‌కుమార్ నమ్మకం వ్యక్తం చేశారు. ఆలయానికి సమీపంలోని చారిత్రక స్థలాలు, ప్రకృతి అందాలు కూడా పర్యాటకులను ఆకర్షించగలవని ఈ సందర్భంగా సూచించారు.

## వైయస్సార్ 16వ వర్ధంతి సందర్భంగామెగా రక్తదాన శిబిరం



పజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణంలోని వైయస్సార్ ఆడిటోరి యం లో వైయస్సార్ 16వ వర్ధంతి సందర్భంగా మెగా రక్తదాన శిబిర కార్యక్రమాన్ని వైకాపా పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ మెగా రక్తదాన శిబిరంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, పలు కుల సంఘాల నాయకు లు, యువజన నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు. ఈ రక్త దాన శిబిరాన్ని మున్సిప ల్ వైకాపా ఇన్చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పట్టణ అధ్యక్షుడు గంగాధర్ రెడ్డి, కౌన్సిలర్ కోడి రమణ, యువ నాయకులు సారాయి పల్లె ప్రతాప్ రెడ్డి, లు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతకు ముందుగా దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం శిబిరాన్ని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివంగత ముఖ్య మంత్రి వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి మరణించిన ప్పటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపో యారన్నారు. ఉచిత గుండె ఆపరేషన్ ద్వారా ఎంతోమంది ప్రాణాలను కాపాడి వారి కుటుంబాల జీవితాలలో వెలుగు నింపారు అన్నారు. 104, 108, ఫీజు రివెంబర్స్ మెంట్ లాంటి పథకాలను పెట్టి ఎంతోమంది గుండెల్లో నిలిచిపోయారన్నారు. మరపురాని మహానేత వైయస్సార్ అన్నారు. ఈ కార్యక్రమంలో అంకాలమ్మ తల్లి దేవస్థానం చైర్మన్ ప్రసాద్, మాజీ చైర్మన్ రసూల్, వైస్ చైర్మన్ హాఫీజ్, కోళ్ల భాస్కర్, రామ లక్ష్మణ్ రెడ్డి, రాఘవేంద్రారెడ్డి, నూరుల్లా, కౌన్సిలర్ చంద్ర,వైయస్సార్ చారిటబుల్ ట్రస్ట్ యజమాని వీరారెడ్డి, స్నేహితుమృత సేవ సమితి అధ్యక్షుడు రాజు, పెద్ద వీరయ్య, కౌన్సిలర్ మల్లి, హరి, కో ఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి, తదితర వైకాపా నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## జనసేన పార్టీలోకి ఇడుపులపాయ మాజీ సర్పంచ్



ప్రజాభూమి, వేంపల్లె

ఇడుపులపాయ వైసీపీ మాజీ సర్పంచ్ పోతిరెడ్డి చలపతి జనసేన పార్టీ లో చేరారు. విశాఖపట్నంలో ఉన్న జనసేన పార్టీ నాయకుడు బాలినేని శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఇడుపులపాయ మాజీ సర్పంచ్ పోతిరెడ్డి చలపతి జనసేన పార్టీ కండువాను కప్పుకున్నారు. ఇడుపులపాయ పంచాయతీ పరిధిలో కాపు వర్గానికి చెందిన వారు ఎక్కువగా ఉన్నారు. మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న పులివెందుల నియోజకవర్గంలోని ఇడుపులపాయ పంచాయతీకి చెందిన మాజీ సర్పంచ్ చలపతి జనసేన పార్టీ లో చేరడంతో వైసీపీ పార్టీకి బీటలు పడ్డాయని పలువురు చర్చించుకుంటున్నారు . కాపు వర్గానికి చెందిన మరి కొందరు జనసేన పార్టీ లోకి చేరేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిస్తోంది. జనసేన పార్టీ బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా పోతిరెడ్డి చలపతి తెలిపారు.

## ఆటో మేట్ యాప్ తో సమస్య పరిష్కారం

### - సౌకర్యం, సురక్షితమైన ప్రయాణం- అభినందించిన ట్రిపుల్ ఐటీ డైరెక్టర్, ఏఓ




ప్రజాభూమి, వేంపల్లె

విద్యార్థులు రూపొందించిన ఆటో మేట్ యాప్ ద్వారా ప్రతిరోజు విద్యార్థులు ఎదుర్కొనే ఆటో ప్రయాణ సమస్యకు పరిష్కారం లభిస్తుంది. మంగళవారం ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ ప్రాంగణంలో అధికారికంగా ఈ యాప్ ని ఆవిష్కరించారు. ఆటో కోసం ఎక్కువ సేపు వేచి చూడడం, ఎక్కువ మందిని ఎక్కించడం, సమయ పాలనలో స్పష్టత లేకపోవడం, బద్రత, సౌకర్యం లోపించడం జరుగుతుంది. దీంతో ఆ సమస్యలకు సమగ్ర పరిష్కారం కోసం ఆటో మేట్ యాప్ ని ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ ఆర్21 బ్యాచ్ విద్యార్థులు రూపొందించారు. షెడ్యూల్ ప్రకారం ఆటో అందుబాటు, సురక్షిత, సౌకర్యమైన ప్రయాణంతో పాటు బద్రత కలిగి ఉంటుందని విద్యార్థులు వెల్లడించారు. యాప్ రూపొందించిన విద్యార్థులు శివశంకర్, సాయినాథ్, రవితేజ, అంకిత్, సాయి, మణి లను డైరెక్టర్ కుమారస్వామి గుప్తా, ఏఓ రవికుమార్, అకాడమిక్ డీన్ రమేష్ కైలాస్, సిఎస్సి హెచ్ఓడి రత్నకుమారి అభినందించారు. అనంతరం ప్రశంస పత్రాలు అందజేశారు.

## రోగులకు బ్రెడ్డు పండ్లు పంపిణీ

### దాసరి ఈశ్వరయ్య సేవలు మరువలేనివి :వైయస్ మనోహర్ రెడ్డి



ప్రజాభూమి, పులివెందుల(లింగాల)

పులివెందుల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వవర్ధంతి సందర్భంగా రోగులకు జిల్లా చేనేత ప్రధాన కార్యదర్శి దాసరి ఈశ్వరయ్య ఆధ్వర్యంలో పండ్లు , బ్రెడ్డు పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ వైకాపా ఇన్చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైయస్సార్ చారిటబుల్ ట్రస్ట్ యజమాని వీరారెడ్డి, కో ఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి లు హాజరై రోగులకు పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేశారు.ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ దివంగత ముఖ్యమం త్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. రైతులు రాజుగా చూడడమే దివంగత ముఖ్యమం త్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి సంకల్పం అన్నారు. ఈరోజు రైతులు ఎంతో ఇబ్బందులు పడుతున్నార న్నారు. దాసరి ఈశ్వరయ్య ఎన్నో సేవా కార్యక్ర మాలు చేయడం జరిగిందన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ కారణజన్ముడు, కాంగ్రెస్ వాది

### - చిత్రపటానికి ఘన నివాళులు

ప్రజాభూమి, కడప

దివంగత వైఎస్ఆర్ అసలు సిసలైన కాంగ్రెస్ వాదని, కారణజన్ముడని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి కొనియాడారు. మంగళవారం వైఎస్ఆర్ 16వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం తులసిరెడ్డి మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి రైతు పక్షపాతి అన్నారు. వ్యవసాయం దండుగ కారాదు, పండుగ కావాలని ఆశించారన్నారు. ఉచిత విద్యుత్, వ్యవసాయ రుణాలు, విద్యుత్ బకాయిల మాఫీ, పంటల బీమా, ఇన్పుట్ సబ్సిడీ తదితర పథకాలను అమలు చేశారన్నారు. అలాగే తెలుగుగంగ, గాలేరునగరి, హంద్రీనీవా, వెలుగొండ, వెలిగల్లు, పోతిరెడ్డిపాడు తదితర సాగునీటి ప్రాజెక్టుల్లో సింహాభాగం వైఎస్ఆర్ హయాంలో పూర్తైన్నట్లు వెల్లడించారు. మహిళల, పేదల, విద్యార్థుల పక్షాన నిలబడి ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను శ్రీకారం చుట్టారన్నారు. రిమ్స్ వైద్య కళాశాల, ఆసుపత్రి, డెంటల్, నర్సింగ్ కాలేజీలు, స్పోర్ట్స్ స్కూల్, క్రికెట్ స్టేడియం, సెంట్రల్ స్కూల్, విమానాశ్రయం ఆధునీకరణ, యోగి వేమన యూనివర్సిటి, బుగ్గవంక సుందరీకరణ, బ్రహ్మం సాగర్, గండికోట రిజర్వాయర్ లు ఆయన హయాంలోనే ఏర్పడ్డాయన్నారు. దివంగత వైఎస్ఆర్ ఆశయ లక్ష్యం రాహుల్ గాంధీని ప్రధాని చేయడమేనని, ఆయన ఆశయ సాధనకు అంకితం, పునరంకితం అవుదామని తులసిరెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు సుబ్రమణ్యం, అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, రమణ, నాగరాజు, వెంకటేష్, రవి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాభూమి

## తూర్పుగోదావరి 8

**బుధవారం , 3 సెప్టెంబర్, 2025**


## జనం మెచ్చిన నాయకుడు పవన్ కళ్యాణ్! పండుగలా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

### శీల గ్రామంలో వేడుకలకు మంత్రి సుభాష్, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి

ప్రజాభూమి,కాజులూరు.





రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు కాజులూరు మండలంలో విస్తృతంగా ఆయన అభిమానులు, జనసేన పార్టీ శ్రేణులు,కూటమి పార్టీకి చెందిన నేతలు ఒక పండుగలా నిర్వహించారు. రామచంద్రపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో పలుచోట్ల రక్తదాన శిబిరాలు, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఈ జన్మదిన వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాజులూరు మండలం శీల గ్రామంలో పవన్ కళ్యాణ్ అభిమాని, మండల జనసేన పార్టీ యువత అధ్యక్షులు కూనప రెడ్డి శివకృష్ణ ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్యంగా విచ్చేసిన మంత్రి సుభాష్ మాట్లాడుతూ జీవితంలో ఎన్ని ఒడిదుడుకులు, అవమానాలు ఎదురైనా అంతిమంగా రికార్డు విజయం సాధించిన జన సేనాని పవన్ కళ్యాణ్ ప్రజాసేవలో తనదైన ముద్ర వేస్తున్నారన్నారు. సీఎం నారా చంద్రబాబు నాయుడుతో కలిసి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణంలో కీలకపాత్ర పోషిస్తున్నారని, ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తున్నారని మంత్రి సుభాష్ తెలిపారు.మరో ముఖ్య అతిథి జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ మాట్లాడుతూ తమ అధినేత ఆకాంక్ష మేరకు, ఆయన అడుగుజాడల్లో నడుస్తూ సామాజిక సేవలో మేము సైతం అంటూ సేవలు అందిస్తున్నామన్నారు. కాజులూరు మండలజనసేన యువత అధ్యక్షులు కూనపురెడ్డి శివకృష్ణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత శీల గ్రామం అభివృద్ధి మంత్రి సుభాష్ పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారని ముఖ్యంగా ఏళ్ల తరబడి అభివృద్ధికి నోచుకోని శీల గ్రామం నుండి యానం వెళ్లే రహదారిని బిటి రోడ్డుగా వేసేందుకు నిధులు మంజూరు చేసి రహదారి పనులు ప్రారంభించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ కి శీల గ్రామం తరఫున శివకృష్ణ కృతజ్ఞతలు తెలియజేశారు.తొలుత గ్రామంలో వంగవీటి మోహనరంగా నిలువెత్తు విగ్రహానికి మంత్రి సుభాష్ ,చంద్రశేఖర్లు పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేకులు కట్ చేసి జనసేన అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు శుభాకాంక్షలు తెలియజేసారు. పార్టీ అభిమానులు, కూటమినేతలు , పవన్ అభిమానులకు మంత్రి సుభాష ,ఇన్చార్జి చంద్రశేఖర్లు కేకును తినిపించారు. ఈకార్యక్రమంలో గరగ కొండలరావు, వాసిరెడ్డి వీరబాబు,ముమ్మిడి గోపయ్య,వాసిరెడ్డి శ్రీను,యరంశెట్టి శ్రీనుకోదండపాణి,గుంటముక్కల మహేంద్ర కుమార్,కోటిపల్లి లక్ష్మణ్,మందపల్లి పండు,ముసలి సత్యనారాయణ, పంపన శ్రీను, తదితరులు పాల్గొన్నారు.అదేవిదంగా పవన్ కళ్యాణ్ పుట్టినరోజు పురస్కరించుకుని కాజులూరు మండల పరిధిలో కుయ్యేరు,దుగ్గుదూరు, కాజులూరు, మంజేరు ,తర్లంపూడి, గొల్లపాలెం, జగన్నాథగిరి, తదితర గ్రామాల్లో మంత్రి సుభాష్ , జనసేన పార్టీ ఇన్చార్జి హెూల్సేల్ చంద్రశేఖర్లు ముఖ్య అతిథులుగా హాజరై ఆయాచోట్ల పవన్ పుట్టినరోజు పురస్కరించుకుని కేకులు కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసారు.కేకుని తినిపించి తమ అభిమాన నాయకునిపై అభిమానాన్ని చాటుకున్నారు. వీరితో పాటు, మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ అక్కల రిశ్వంత రాయ్, మండల జనసేన పార్టీ అధ్యక్షులు బోండా వెంకన్న, కోలంక సొసైటీ అధ్యక్షులు బోండా వెంకట నరసింహనాయుడు , జగన్నాధ్గిరి సొసైటీ అధ్యక్షులు కొండమూరు సత్యనారాయణ,డిస్ట్రిబ్యూటర్ కమిటీ అధ్యక్షులు లకాని కృష్ణ చైతన్య, నీటి సంఘం అధ్యక్షులు, మాచారెడ్డి, జనసేన నాయకులు కొమ్మిరెడ్డి సురేష్, సంపత్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ సలాది పుష్పావతి,పవన్ కళ్యాణ్ అభిమానులు, జన సైనికులు, వీర మహిళలుఆయా గ్రామాల స్థానిక నేతలు తదితరులు పాల్గొన్నారు.

## బోధిధర్మ అవార్డు అందుకున్న కుంగ్ ఫు మాస్టర్ సత్తిబాబు

ప్రజా భూమి ప్రతినిధి కొత్తపేట




ఇటీవల విజయవాడ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన బోధిధర్మ అవార్డుకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం జొన్నాడ గ్రామానికి చెందిన కుంగ్ ఫ్యూ మాస్టర్ కె సత్తిబాబు ఎంపికయ్యారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశా, కర్ణాటక, తమిళనాడు కు చెందిన మార్షల్ ఆర్ట్స్ మాస్టర్స్ టీం నేతృత్వంలో ఈకార్యక్రమం జరిగింది. మొత్తం సౌత్ జోన్ నుంచి సుమారు 40 మంది మాస్టర్స్ కు మాత్రమే ఈ అవార్డు దక్కింది. అందులో జొన్నాడ గ్రామం నుంచి వారియర్ మాంక్స్ కుంగ్ ఫ్యూ మాస్టర్ కే.సత్తిబాబు ఎంపికవ్వడం విశేషం. ఈ సందర్భంగా సత్తిబాబు మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా జొన్నాడ గ్రామంలో ఎంతో మంది విద్యార్థినీ, విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇస్తూ ఎంతోమంది విద్యార్థులను ఛాంపియన్లుగా తయారుచేసిన ఘనత వారియర్ మాంక్స్ కుంగ్ ఫ్యూ సంస్థకి దక్కుతుందన్నారు. ఈ అవార్డు ద్వారా రాబోయే రోజుల్లో మరింత మంది విద్యార్థులను తయారు చేయ్యాలనే ఆనందాన్ని కలిగిస్తుందని, ఈ అవార్డు లెజెండ్రీ కింగ్ సీనియర్ మాస్టర్ కే జిలాని చేతుల మీదుగా తీసుకోవడం చాలా సంతోషంగా ఉందని మాస్టర్ కే సత్తిబాబు తెలిపారు.

## ఘనంగా పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు

**ఆలమూరు వేడుకల్లో పాల్గొన్న కొత్తపేట నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్**

**పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ**



ప్రజా భూమి కొత్తపేట ప్రతినిధి.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు ఆలమూరులో అట్టహాసంగా నిర్వహించారు. జనసేన పార్టీ నాయకులు పవన్ కళ్యాణ్ అభిమానుల ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్ కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. రాష్ట్ర అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న పవన్ కళ్యాణ్ మరిన్ని ఉన్నత పదవులను అధిష్టించి రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడాలన్నారు. నేడు పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు రాష్ట్రంలో పండగ వాతావరణాన్ని తలపించే విధంగా వేడుకలు జరుపుకోవటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. పవన్ కళ్యాణ్ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని బండారు శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జై పవన్ కళ్యాణ్ జై జనసేన జై బండారు అంటూ నినాదాలు చేస్తూ కేరింతల మధ్య కేక్ కట్ చేశారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేసి స్వీట్స్ అందించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన కూటమి నాయకులు కార్యకర్తలు పవన్ కళ్యాణ్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మాదకద్రవ్యలా వినియోగం, వాటి వల్ల కలిగే నష్టాలపై అవగాహనా కార్యక్రమం

**రావులపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డ్రగ్స్ వద్దు బ్రో అవగాహన కార్యక్రమం.**

ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.



రావులపాలెం ఐ.జి.పి. ఆకే రవికృష్ణ, ఐపీస్, ఐజీపీ కే.నగేష్ బాబు, ఎస్పీ , ఈగాల్ వారి ఆదేశాల మేరకు రావులపాలెం గవర్నమెంట్ జూనియర్ కాలేజీ విద్యార్థినీ విద్యార్థులకు డ్రగ్స్ వద్దు బ్రో అవగాహన కార్యక్రమం కొత్తపేట ఎస్డీపీవో సుంకర మురళి కృష్ణ, ఈగల్ ఇన్స్పెక్టర్ పి.వి. సూర్య మోహన్ రావు వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరవ కొత్తపేట ఎస్డీపీవో సుంకర మురళి కృష్ణ, ఇన్స్పెక్టర్ పి.వి. సూర్య మోహన్ రావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ దేశం అభివృద్ధి చెందాలంటే విద్యార్థుల పాత్ర ఎంతో ముఖ్యమని, విద్యార్థులుకి డ్రగ్స్ దుర్వినియోగం గురించి, గంజాయి వంటి మాదక ద్రవ్యాల వలన కలిగే దుష్పరిణామాలు, శారీరక, మానసిక ఆరోగ్యంపై వచ్చే ప్రభావం, నేరచరిత్రపై పడే ప్రభావాలు వంటి అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించి, వాటికి దూరంగా ఉండమని హెచ్చరించారు. గంజాయి సంబంధిత కదలికలపై ఎటువంటి సమాచారమున్నా వారిని 1972 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారమివ్వమని, వారి వివరములను గోప్యంగా ఉంచుతామన్నారు. ఎన్డిపిఎస్ చట్టాలను గూర్చి వివరిస్తూ, వాటిలో చిక్కుకున్నట్లయితే వారి జీవితం ఎలా నాశనమవుతుందో తెలియజేసారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం అందరూ పాటుపడాలని కోరారు. విద్యార్థులకు సైబర్ క్రైమ్ ను గురించి కూడా అవగాహన కల్పించి, చివర్లో విద్యార్థినీ విద్యార్థులచే డ్రగ్స్ పైన ప్రతిజ్ఞ చేయించి, డ్రగ్స్ వద్దు బ్రో నినాదం చేయించారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట ఎస్డీపీవో సుంకర మురళి కృష్ణ, ఇన్స్పెక్టర్ పి.వి సూర్య మోహన్ రావు, బి నరేష్ కుమార్, కాలేజీ ప్రిన్సిపాల్ ఎస్ వి సూర్యనారాయణ రెడ్డి, సీనియర్ అధ్యాపకులు జీవి వెంకటరమణ, టి.గంగా గంగావతి, ఆఫీసు సిబ్బంది విద్యార్థి విద్యార్థులు కలిపి సుమారు 400 మంది పాల్గొనడమైనది.



## నేడు రైతు సేవా కేంద్రాల్లో ఎలుకలు నియంత్రణపై అవగాహన

### వ్యవసాయ అధికార అశోక్

ప్రజాభూమి, కాజులూరు



కాజులూరు మండలంలో అన్ని రైతు సేవా కేంద్రాలలో బుధవారం ఎలుకల నియంత్రణపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి వి.అశోక్ పేర్కొన్నారు. ఈమేరకు ఆయన మంగళవారం ఈవిషయాన్ని ఒక ప్రకటనలో తెలిపారు. ఈకార్యక్రామానికి వ్యవసాయ శాఖ అధికారులు,వ్యవసాయ విస్తరణ అధికారులు,గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొంటారని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతు సోదరులు వినియోగించు కోవాలని కోరారు.ఎలుకల వల్ల పంటలకు ఏర్పడే నష్టం చాలా తీవ్రమైనదిగా ఉండటంతో, వాటిని సమర్థవంతంగా నియంత్రించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని,ఈ సందర్భంగా రైతులకు ఎలుకల బొరియల గుర్తింపు, వాటి నివారణ పద్ధతులు, అందుబాటులో ఉన్న పద్ధతులపై అవగాహన కల్పించనున్నట్లు తెలియజేశారు.అధికారులు, రైతులకు సూచించినట్లు, ఈ ప్రచారంలో భాగంగా అందించబడిన ఎలుకల మందు ను (బ్రోమోడయోలీన్) సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని, తమ పంటలను ఎలుకల నుండి రక్షించుకోవాలని ఈసందర్భంగా విజ్ఞప్తి చేసారు.మండలంలోని అందరు రైతులు తమకు దగ్గరలో ఉన్న రైతు సేవా కేంద్రాలను సంప్రదించి, ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోగలరని ఎంతో అశోక్ పేర్కొన్నారు.

## ఘనంగా డిప్యూటీ సీఎం పవన కళ్యాణ్ జన్మదిన వేడుకలు

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



జనసేన పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ డిప్యూటీ సీఎం పవన కళ్యాణ్ జన్మదిన వేడుకలను జనసేనా పార్టీ మండల అధ్యక్షుడు మూలకాల సాయికృష్ణ ఆద్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకల్లో భాగంగా విఆర్ పురం వద్ద జనసేన జండాను ఆవిష్కరించి, అనంతరం కేక్ కటింగ్ చేసి అందరికి పంచారు. అలాగే రేఖపల్లి గ్రామంలోని కోతమైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రేఖపల్లి ప్రభుత్వ వైద్యశాలలోని రోగులకు పండ్లు పంచి, మూలకపల్లి ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జనసేన మండల అధ్యక్షుడు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ప్రజల కోసం పనిచేసే పవనకళ్యాణ్ జన్మదిన వేడుకల్లో మన మందరం పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన కళ్యాణ్ కలయికతో ఐదున్నర కోట్ల ఆంధ్రుల జీవితాల్లో వెలుగులు నిండాయని, రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి పథకాలు అమలు చేసి రాష్ట్రాన్నీ అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళతారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బి.ప్రత్తిపాడు గ్రామంలో పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా కార్తికేయ హాస్పిటల్ ఉచిత మెడికల్ క్యాంపు

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం మండలం బి.ప్రత్తిపాడు గ్రామంలో పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా పిఠాపురం కార్తికేయ హాస్పిటల్ వారుచే ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది.ఈ వైద్య శిబిరం సుమారు 500 మంది ప్రజలు ఈ వైద్య శిబిరాన్ని వినియోగించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మర్రెడ్డి శ్రీనివాస్రావు విచ్చేసి కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియాజేశారు.ఈ వైద్య శిబిరానికి డా మొగలి కాశీ విశ్వనాథం,డా కొమ్మూరు గోవిందు బాబు,డా కర్రిదివ్య,డా ఆదినారాయణ,సూర్య గ్లోబల్ హాస్పిటల్ ఉచితంగా వైద్యుల పంపించడం జరిగింది.ఈ వైద్య శిబిరంలో బిపి షుగర్ ఈసీజీ పరీక్షలు ఉచితంగా నిర్వహించి డాక్టర్ రాసిన మందులు చీటీ ప్రకారంగా ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది.జనసేన నాయకులు మరియు గ్రామ సర్పంచ్ ఊట రామకృష్ణ అధ్యక్షతన ఈ ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నామని ఈ మెడికల్ క్యాంపుకు అత్యధికంగా ప్రజలు విచ్చేసి జయప్రదం చేశారు అని అన్నారు.ఇప్పుడు వైద్య సేవలు చేయించుకున్న ప్రజలందరూ వైద్యం కోసం కాకినాడ సూర్య గ్లోబల్ హాస్పిటల్, పిఠాపురం కార్తికేయ హాస్పిటల్ రావచ్చని వాళ్లకు ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్య బాబోయ్ కుక్కలు

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్నంలో మున్సిపల్ పరిధిలో 30 వార్డులు 30 వార్డులోని ఒక్కొక్క వార్డుకి 20 కి. 30 కి కుక్కలకి తక్కువ లేకుండా విచ్చలవిడిగా అరుస్తూ కరుస్తూ పరిగెట్టిస్తూ ఆదమరిస్తే పిక్క పట్టుకెళ్ళిపోతా బౌ బౌ మంటూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి.. కుక్కలును పట్టించుకునే నాధుడే లేడా చిన్న పెద్ద ముసలి ముతక తేడా లేదు నా జోలికి ఎవరొచ్చినా కరిచేస్తా. ఆదమరిస్తే చంపేస్తా చిన్నపిల్లలైతే తినేస్తా. ఇది కుక్కలు నైజం. ఎంతోమంది బాధితులు ఎన్ని సార్లు మున్సిపల్ అధికారులకు చెప్పుకున్న ప్రయోజనం లేదు కుక్కలు పట్టుకుంటున్నాం తీసుకెళ్ళి ఆపరేషన్ చేస్తున్నావ్ అంటున్న అధికారులు ఎక్కడ పట్టుకున్నారు. ఎన్ని కుక్కలకు ఆపరేషన్ చేయించారు. అని అడిగితే బొంతలు లేని సమాధానం చెప్తున్నారు అధికారులు.. ఇది మున్సిపల్ అధికారి తీరు. వీధిలో ఒక కుక్క కనిపిస్తే ఆ కుక్కకి కోసం పక్క వీధి నుంచి 20 కుక్కలు వస్తే ఆ కుక్కల్ని ఎవరైనా డిస్టర్బ్ చేయాలని చూస్తే వాళ్లు పని అయిపోయినట్టే చీల్చి చెండాడేస్తాయి ఎక్కడ పడితే అక్కడ కరిచేస్తాయి రక్కేస్తాయి.

**ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు తీరు మార్చుకోండి.**

కుక్కల్ని పట్టుకునే పనిలో ఉండండి. కుక్కల నుంచి స్కూల్ కెళ్ళి పిల్లల నుంచి వీధుల్లో తిరిగే మహిళలు పెద్దవాళ్ళకి కుక్కల నుండి ప్రాణహాని ఉంది కాబట్టి ప్రజల ప్రాణాలను రక్షించండి మహాప్రభు.ఇదే విషయాన్ని పిఠాపురంలోని మన ఊరు మన బాధ్యత స్వచ్ఛంద సంస్థ సభ్యులు అధ్యక్షులు కొండెపూడి శంకర్రావు సెక్రటరీ అల్లవరపు నగేష్ పిఠాపురం పడ ప్రాజెక్ట్ డైరెక్టర్ క్షేత్ర వర్షిని కి కుక్కల కోసం ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని చెప్పడంతో పాటు ఈజిఆర్ఎస్ లో కంప్లైంట్ కూడా ఇవ్వడం జరిగింది. ఈ కంప్లైంట్ ని తీసుకుని పరిశీలించి సీరియస్ యాక్షన్ తీసుకుంటాను అన్నారు. అని మన ఊరు మన బాధ్యత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు కొండెపూడి శంకరా అన్నారు.

## కత్తులగూడెం నందు వైయస్ఆర్ 16వ వర్ధంతి

ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణం కత్తులగూడెం నందు వైయస్ఆర్ వర్ధంతి సందర్భంగా ఖండవల్లి చినలోవరాజు ఆద్వర్యంలో పూల మాళ్ళు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎప్పటికీ మరువలేని నాయకుడు ఎవరైనా ఉన్నారంటే అది ఒక వైఎస్సార్ అని అలాంటి నాయకుడు 16వ వర్ధంతి కార్యక్రమాన్ని జరపడం మా అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో పిఠాపురం పట్టణ అధ్యక్షులు రావుల మాధవరావు,25వ వార్డు కౌన్సిలర్ ముమ్మిడి శ్రీనివాసురావు, 24వ వార్డు కౌన్సిలర్ చెల్లూరి లోవరాజు,పెద్దపాటి రాజేష్,వజ్రపు బాబీ,మొహిద్దీన్,జోహార్ అలీ,బోడపాటి రాజేష్,కూరాకుల అచ్యుత్ కుమార్,బీరనాగు, తురాల రాజ్ కుమార్ వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మా పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా ఆయన స్ఫూర్తితో డైవర్స్ కాలనీలో 30 మంది మహిళలకు చీరలు పంచిన వీర మహిళ తోట నాగిని

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఆయన స్ఫూర్తితో ఎంతో కొంత సమాజ సేవ చేయాలనే సంకల్పంతో జనసేన వీర మహిళ తోట నాగిని డైవర్స్ కాలనీలో 8వ వార్డులో ఆశిస్తున్న మహిళలకు ఆయన చెల్లెలుగా భావించి కొంతమంది ఆడపడుచులకి తన సొంత ఖర్చుతో సుమారు 30 మందికి చీరలు ఇవ్వడం జరిగింది.డైవర్స్ కాలనీ మహిళలు మాట్లాడుతూ మా ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని కోరుకుంటూ అని అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన వీర మహిళలు డైవర్స్ కాలనీ మహిళలు తదితరులు పాల్గొన్నారు




Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677